ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -278 పేజీలు - 8 వెల - 03/- శుక్రవారం 23 జనవరి 2026

## చంద్రబాబుది క్రెడిట్‌చోరీ



**భూముల రీ సర్వే నేనే మొదలు పెట్టా**

**భూ సర్వేను ఒక మహాయజ్ఞంలా చేపట్టిన ఘనత మాది**

**రైతుల గురించి ఏ మాత్రం చిత్తశుద్ధి లేని బాబు**

**ఏ రాయి పెట్టి కొలవాలో కూడా తెలియని పెద్దమనిషి**

**మీడియా సమావేశంలో మండిపడ్డ వైసిపి అధినేత జగన్**

అమరావతి,**జనవరి 22,( రిపబ్లిక్ న్యూస్ ):**
భూముల రీ సర్వే అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ ఆరోపించారు. ఈ భూమండలంపై ఇంత దారుణమైన క్రెడిట్ చోరీ చేయగలవారు ఎవరూ ఉండరు అంటూ జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ మేరకు వైసీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మిగతా 2లో...


# బ్రాండ్ ఏపీకి ప్రపంచ ఖ్యాతి

**దావోస్ పర్యటనతో ఏపీ బ్రాండింగ్ పెరిగిందన్న చంద్రబాబు**

**పలువురు గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో సమావేశం**

**భారత్‌లో పెట్టుబడులపై పెరిగిన ఆసక్తి అని వెల్లడి**

**రాష్ట్రంలో కీలక ప్రాజెక్టుల పురోగతిపై చర్చలు**




అమరావతి,**జనవరి 22,( రిపబ్లిక్ న్యూస్ ):**
దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక (ఔజుఖీ) సదస్సులో తన పర్యటన విజయవంతమైందని, ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ బ్రాండింగ్‌ను ప్రోత్సహించేందుకు ఈ పర్యటన ఎంతగానో ఉపయోగపడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. నాలుగు రోజుల పర్యటనను ముగించుకుని గురువారం ఆయన ఈ విషయాలను వెల్లడించారు. మారుతున్న ప్రపంచ పారిశ్రామిక రంగంలోని ధోరణులను, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామిక దిగ్గజాల దృక్పథాలను అర్థం చేసుకోవడానికి ప్రపంచ ఆర్థిక వేదిక ఒక బలమైన వేదికగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.గత మూడు రోజులుగా జరిగిన వివిధ సమావేశాల ద్వారా గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యవసాయం, పర్యాటకం వంటి కీలక రంగాల్లో రాష్ట్రం సాధించినమిగతా 2లో...

## కర్ణాటక అసెంబ్లీలో రగడ..

**గవర్నర్ పై ప్రభుత్వం ఆగ్రహం**




**ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగం పూర్తిగా చదవకుండానే వెళ్లిపోయిన గవర్నర్**

**గవర్నర్ ను అడ్డుకుంటూ నిలదీసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు**

**సరైన నిర్ణయం తీసుకున్నారంటూ గవర్నర్ కు బీజేపీ ఎమ్మెల్యేల మద్దతు**

కర్ణాటక అసెంబ్లీలో వివాదం చెలరేగింది. అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ తన ప్రసంగాన్ని రెండు మాటలతోనే ముగించి సభలో నుంచి వెళ్లిపోయారు. ఉపాధి హామీ పథకంపై కేంద్రానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగాన్ని గెహ్లాట్ చదవలేదు. దీంతో గవర్నర్ గెహ్లాట్ తీరుపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మండిపడుతుండగా.. బీజేపీ ఎమ్మెల్యేలు గవర్నర్ సరైన నిర్ణయం తీసుకున్నారంటూ సమర్థిస్తున్నారు. మిగతా 2లో...




## సోషల్ మీడియాకు పిల్లలను దూరం చేసే యోచన

**ఆస్ట్రేలియా తరహాలో కట్టడికి యత్నం**

**సిఎం రేవంత్‌తో ప్రత్యేకంగా నారా లోకేశ్ భేటీ**

# ప్రైవేట్ బస్సు దగ్ధం..


## ముగ్గురి సజీవ దహనం

**నంద్యాల జిల్లాలో టైరు పేలి లారీని ఢీకొన్న ప్రైవేటు బస్సు**

**ప్రమాదంలో బస్సు, లారీ డ్రైవర్లతో సహా ముగ్గురు సజీవ దహనం**

**బస్సు అద్దాలు పగలగొట్టి ప్రయాణికులను కాపాడిన డీసీఎం డ్రైవర్**

**సురక్షితంగా బయటపడ్డ 36 మంది ప్రయాణికులు.. పది మందికి గాయాలు**



నంద్యాల,**జనవరి 22,( రిపబ్లిక్ న్యూస్ ):**
నంద్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రైవేటు బస్సు టైరు పేలడంతో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో బస్సు, లారీ డ్రైవర్లతో సహా ముగ్గురు అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. అయితే, ఓ డీసీఎం డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో బస్సులోని 36 మంది ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు.వివరాల్లోకి వెళితే.. నెల్లూరు నుంచి 36 మంది ప్రయాణికులతో హైదరాబాద్ వెళుతున్న ఏఆర్‌బీసీవీఆర్ ట్రావెల్స్ బస్సు, శిరివెళ్లమెట్ట వద్దకు రాగానే దాని టైరు ఒక్కసారిగా పేలిపోయింది. దీంతో అదుపుతప్పిన బస్సు డివైడర్‌ను మిగతా 2లో...



**ఆ కోటరీని నమ్మితే జగన్ ఎప్పటికీ**

## అధికారంలోకి రాలేరు

**లిక్కర్ స్కాంలో ముగిసిన విజయసాయి రెడ్డి ఈడీ విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన విజయసాయి**

**రాజకీయాల నుంచి తప్పుకోవడం లేదని స్పష్టం**

**జగన్ చుట్టూ ఉన్న కోటరీ వల్లే పార్టీకి నష్టమంటూ వ్యాఖ్య**

**తనపై చేసిన వ్యాఖ్యలను జగన్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్**

అమరావతి,**జనవరి 22,( రిపబ్లిక్ న్యూస్ ):**
ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ ఆరోపణల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరైన వైసీపీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేయడంతో పాటుమిగతా 2లో...

## నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ

**సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం**

**ఇద్దరు సభ్యులతో కూడిన బృందం ఏర్పాటు**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశం**

న్యూఢిల్లీ,,**జనవరి 22,( రిపబ్లిక్ న్యూస్ ):**
తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. నైని కోల్ బ్లాక్ విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యంలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందం సింగరేణిలో పర్యటించనుంది. వివాదానికి, టెండర్ రద్దు చేయడానికి గల కారణాలు సహా ఇతర అంశాలపైనా సింగరేణి అధికారులతో కలిసి ఈ బృందం దర్యాప్తు చేయనుంది. ఈ బృందంలో బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనామిగతా 2లో...






## కేటీఆర్‌కు సిట్ నోటీసులు

**నేడు 11 గంటలకు హాజరు కావాలని ఆదేశం**

**ఫోన్‌ట్యాపింగ్ కేసులో మరో కీలక మలుపు**

**జనవరి 22,( రిపబ్లిక్ న్యూస్ ):**
రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సిట్ అధికారులు గురువారం నోటీసులు జారీ చేశారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి వచ్చి తమ ఎదుట హాజరు కావాలని బీఎన్ఎస్ సెక్షన్ 160 కింద కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. నందినగర్‌లోని కేటీఆర్ నివాసం లో సాయంత్రం 4 గంటలకు సిట్ అధికారులు వెళ్లి నోటీసులు అందజేశారు. ఈ నోటీసును బీఆర్ఎస్ లీగల్ సెల్ మిగతా 2లో...

## కోటప్పకొండను దర్శించుకున్న పవన్ కళ్యాణ్

**త్రికూటేశ్వరాలయలంలో ప్రత్యేక పూజలు**

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**

పల్నాడు,**జనవరి 22,( రిపబ్లిక్ న్యూస్ ):**
ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. హెలికాప్టర్‌లో అక్కడికి చేరుకున్న ఆయనకు అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనానికి పవన్ వెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.5 కోట్లతో చేపట్టిన కొత్తపాలెం-కోటప్పకొండ రోడ్డును ఆయన ప్రారంభించారు. కోటప్పకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు విచ్చేసిన ఆయన త్రికోటేశ్వరస్వామి వారిని దర్శించుకుని, మధ్యాహ్న వేళ ప్రత్యేక పాదాభిషేక సేవలో పాల్గొన్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు, ఫల ప్రసాదం సమర్పించారు. పాదాభిషేకానంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు.మిగతా 2లో...



# చంద్రబాబుది క్రెడిట్‌చోరీ

(మొదటి పేజి తరువాయి)

మోహన్ రెడ్డి గురువారం మీడియా సమావేశంలో...ప్రజా సమస్యలు, తాజా రాజకీయ పరిణామాలపై వ్యాఖ్యానించారు. ముఖ్యంగా భూముల రీ సర్వే చేయాలన్న కనీస ఆలోచనైనా చంద్రబాబుకు ఎప్పుడైనా వచ్చిందా అని జగన్ ప్రశ్నించారు. రైతుల సమస్యలు తీర్చాలన్న చిత్తశుద్ధి బాబుకు లేదని వ్యాఖ్యానించారు. రైతులు ఎదుర్కొంటున్న భూ వివాదాలకు ఏకైక పరిష్కారం సమగ్ర భూ రీ సర్వేనేనని స్పష్టం చేశారు. 2019కు ముందు భూములు సర్వే చేయడానికి అవసరమైన ఆధునిక టెక్నాలజీనే లేదని, తన పాదయాత్ర సమయంలోనే భూముల రీ సర్వే చేయాలన్న నిర్ణయం తీసుకున్నానని జగన్ అన్నారు.

2019 ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే సమగ్ర భూ సర్వే చేపడతామని హామీ ఇచ్చామని, ఆ మాటకు కట్టుబడి పారదర్శకంగా భూముల రీ సర్వే నిర్వహించామని జగన్ అన్నారు. రైతులకు, భూ యజమానులకు వివాదాలు లేకుండా, ట్యాంపరింగ్‌కు అవకాశం లేని విధంగా శాశ్వత భూ పత్రాలు అందించామని తెలిపారు. భూ సర్వేను ఒక మహాయజ్ఞంలా చేపట్టినట్లు తెలిపారు. బ్రిటిషర్ల కాలంలో దాదాపు వందేళ్ల క్రితం జరిగిన భూ సర్వే తర్వాత మళ్లీ 2020 డిసెంబర్ 21న భూముల రీ సర్వే ప్రారంభించామని జగన్ గుర్తుచేశారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఏనాడైనా ఇలాంటి సమగ్ర భూ సర్వే చేశారా? అని ప్రశ్నించారు. క్రయవిక్రయాలు జరిగినా, కుటుంబాల మధ్య భూ పంపకాలు జరిగినా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వ్యవస్థను రూపొందించామని అన్నారు. అలాగే రాష్ట్రంలో 15 వేల గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం దేశంలోనే ఒక రికార్డని.. ప్రతి సచివాలయంలో 10 మంది ఉద్యోగులను నియమించడం, ఒక్క నోటిఫికేషన్‌తోనే 1.34 లక్షల ఉద్యోగాలు ఇవ్వడం కూడా చరిత్రలో నిలిచిపోయే నిర్ణయాలేనన్నారు. యూరప్, అమెరికాలో ఉపయోగించే అత్యాధునిక టెక్నాలజీతో భూముల రీ సర్వే నిర్వహించామని, గ్రామ సచివాలయాల్లోనే భూ రిజిస్ట్రేషన్లు జరిగేలా వ్యవస్థను తీసుకొచ్చామని జగన్ అన్నారు. భూ సర్వే అంటే ఏమిటో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి తెలియదన్నారు. సర్వే రాళ్లు లేకుండా.. చంద్రబాబు సర్వే చేయిస్తున్నారని విమర్శించారు చంద్రబాబు సర్వేలో అసలు సర్వే రాళ్లు లేవన్నారు. 'సర్వే రాళ్లు లేకుండా.. చంద్రబాబు సర్వే చేయిస్తున్నారు. ఏ రాయి పడితే ఆ రాయి పెట్టి సర్వే అంటున్నారు. పాస్ బుక్‌ల విషయంలో మేం చేసిందే చేస్తున్నారు.. మేం ఇచ్చిన వాటికే కేవలం రంగు మార్చారంతే. ట్యాంపర్ చేయలేని పాస్‌బుక్‌లు ఇవ్వాలన్నదే మా తపన. పైగా వాటిల్లో విపరీతమైన తప్పులు ఉంటున్నాయి. కమీషన్లు తీసుకుని పట్టాదారు పాస్‌బుక్‌లు ఇస్తున్నారు. 22ఏ గురించి బాబు మాట్లాడం ఆశ్చర్యమేస్తోంది. 22ఏలో అడ్డగోలుగా భూములు పెట్టిన చరిత్ర బాబుది. 35లక్షల 40 వేల ఎకరాలపై 20.24 లక్షల మంది రైతులకు శాశ్వత హక్కులు కల్పించాం. 27.40 లక్షల ఎకరాల అసైన్డ్ భూములపై రైతులకు హక్కులు కల్పించాం. చుక్కల భూముల సమస్యలను కూడా మేం పరిష్కరించాం. ఇనాం భూములపై లక్షా 60 వేల మందికి హక్కులు కల్పించాం. 1.54 లక్షల ఆదివాసీలకు 3.26 లక్షల ఎకరాలపై హక్కులు కల్పించాం. రూ. 55.79కు మేం పట్టాదార్ పాస్‌బుక్ ఇస్తే.. చంద్రబాబు రూ. 76కు పాస్‌బుక్ ఇస్తున్నారు. మేం పాతిన రాళ్లపై ఉన్న పేర్లను తొలగిస్తున్నారు.. ఇందుకోసం రూ.15 కోట్లు ఖర్చు చేస్తున్నారు. సర్వే అంటే ఏంటో కూడా తెలియదు అన్నట్లు సాగుతోంది చంద్రబాబు సర్కార్ వ్యవహారం. సర్వే అంతిమ లక్ష్యాన్ని నీరుగారుస్తోంది చంద్రబాబు సర్కార్' అని ధ్వజమెత్తారు వైఎస్ జగన్. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమం కోసం తాను చేసిన ప్రయత్నాలు, తీసుకున్న చర్యలను జగన్ సవివరంగా వివరించారు. గ్రామాల్లో సచివాలయ నిర్మాణాలు మొదలుకొని, వాటిల్లో ఒక్కోదాంట్లో పది మంది సిబ్బంది నియామకాలను కూడా ఆయన గుర్తు చేశారు. సమగ్ర భూ సర్వే విజయవంతం అయ్యేందుకు రికార్డు స్థాయిలో 40 వేల మంది సిబ్బందిని పురమాయించామని చెప్పారు. సిబ్బంది మొత్తానికి ఆధునిక టెక్నాలజీపై శిక్షణ ఇప్పించేందుకు సర్వే ఆఫ్ ఇండియాతో ఒప్పందం కూడా చేసుకున్నామని, హెలికాప్టర్లు, డ్రోన్లతో సర్వే నిర్వహించామని జగన్ వివరించారు. 'మా హయాంలోనే మొదటిసారి డ్రోన్లతో సర్వే జరిగింది. కోట్ల సర్వే రాళ్లను ఉచితంగా రైతులకు అందించాం. వాటిపై భూసర్వే-భూరక్ష అని రాయించాం' అని తెలిపారు. సర్వేలో ఎక్కడా రాజీ పడలేదని, భూమి కొలతల్లో ఐదు సెంటీమీటర్ల తేడా కూడా లేకుండా కచ్చితమైన సర్వే చేశామన్నారు. ఇందుకోసం రూ.ఆరు వేల కోట్లు ఖర్చయినా వెనుకాడలేదని... ఈ కృషిని గుర్తించే కేంద్ర ప్రభుత్వం ఎ÷-లాటినమ్ గ్రేడ్ ఇచ్చిందని, రూ.400 కోట్ల రాయితీ కూడా వచ్చిందని తెలిపారు. 2023 డిసెంబర్‌లో పార్లమెంట్ సాక్షిగా కేంద్రమే ఈ ప్రకటన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయినాసరే.. చంద్రబాబు తన పాత అలవాటు ప్రకారం 'అంతా నేను చేశాను' అంటున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో తన హయాంలో జరిగిన భూముల రీసర్వేను ఎన్నో రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు కొనియాడాయని జగన్ తెలిపారు. కేరళ, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర అధికారులు కూడా అధ్యయనం జరిపారని, సర్వే ఆఫ్ ఇండియా, నీతి ఆయోగ్, సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఈ సర్వేను ఎంతగానో మెచ్చుకున్నారని

# నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ

(మొదటి పేజి తరువాయి)

శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందానికి కేంద్రం మూడు రోజుల సమయం ఇచ్చింది . మూడు రోజుల్లో సింగరేణిలో పర్యటించి.. నైని కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి.. ఆ నివేదికను కేంద్రానికి అందజేయాల్సి ఉంటుంది. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో తీవ్రమైన ఆరోపణలు రావడంతో దీనిపై స్పందించిన తెలంగాణ డిప్యూటీ సీఎం, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క టెండర్లు రద్దు చేసిన విషయం తెలిసిందే. అలాగే నైని బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(ఎస్‌సీసీఎల్) కూడా ప్రకటించింది. అయితే.. ఇంతకుముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈరోజు(గురువారం) సాయంత్రం 5:00 గంటల నుంచి బిడ్లు ప్రారంభం కావాల్సి ఉంది. పాలనాపరమైన కారణాలతో టెండర్లను రద్దు చేస్తున్నట్లు సింగరేణి అధికారులు ప్రకటించారు. ఇదిలావుంటే

భారత రాష్ట్ర సమితి హయాంలో సింగరేణి బోర్డు నామమాత్రంగా ఉండేదని, వారి హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి విద్యుత్ వాడుకొని జెన్‌కో, ట్రాన్స్‌కో డబ్బులు ఇవ్వలేదు. టెండర్ల నుంచి కాంట్రాక్టుల వరకూ అన్నీ కేసీఆర్ కుటుంబమే చూసేది. ఆ సంస్థ సీఎస్‌ఆర్ నిధులు కూడా దుర్వినియోగం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రైవేటు కంపెనీలకు పనులు కట్టబెట్టారు. సింగరేణి బోర్డు సమావేశం వివరాలు కూడా నా దృష్టికి రావు. సింగరేణిపై కేంద్రం అజమాయిషీ ఎప్పుడూ లేదు. నిధులు లేక జిల్లాలకు రూ.1500 కోట్ల డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయి. గత పదేళ్లలో రూ.32వేల కోట్లకుపైగా సింగరేణి అప్పులు పెరిగాయి. సింగరేణి కార్మికులకు ప్రభుత్వం సుమారు రూ.47వేల కోట్లు చెల్లించాలి. నిబంధనలకు విరుద్ధంగా సీఎండీని మరో 4 ఏళ్లు అదనంగా కొనసాగించారు. ప్రస్తుతం సింగరేణిలో ఇన్‌ఛార్జి సీఎండీతో కాలం గడుపుతున్నారని కేంద్ర మంత్రి విమర్శించారు.

# బ్రాండ్ ఏపీకి ప్రపంచ ఖ్యాతి

విజయాలను, ప్రగతిని సమర్థవంతంగా ప్రపంచానికి తెలియజేశామని ముఖ్యమంత్రి వివరించారు. ప్రస్తుతం ప్రపంచ కార్పొరేట్ దిగ్గజాలు భారత్‌పై అధిక ఆసక్తి చూపుతున్నాయని ముఖ్యమంత్రి కార్యాలయం (జమీ) ఒక ప్రకటనలో తెలిపింది. భారతదేశంలో ఉన్న యువశక్తి, సమర్థవంతమైన నాయకత్వం, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాల కారణంగా అన్ని రంగాల్లోనూ కంపెనీల స్థాపనకు అవకాశాలు గణనీయంగా పెరిగాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ సానుకూల వాతావరణాన్ని అందిపుచ్చుకుని ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తన పర్యటన సాగిందని ఆయన స్పష్టం చేశారు.ఈ పర్యటనలో భాగంగా విశాఖపట్నంలోని టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ పురోగతి, అమరావతిలో ప్రతిపాదిత క్వాంటం వ్యాలీ, కర్నూలులో ప్రతిపాదించిన సౌర విద్యుత్ ప్రాజెక్టులపై ఫలవంతమైన చర్చలు జరిగాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో సాంకేతిక, పునరుత్పాదక ఇంధన రంగాల్లో భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.నాలుగు రోజుల దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత చురుకుగా పాల్గొన్నారు. ఆయన మొత్తం 36కు పైగా సమావేశాల్లో పాల్గొన్నారు. ఇజ్రాయెల్, యూఏఈ, స్విట్జర్లాండ్ దేశాల ప్రతినిధులతో మూడు కీలక సమావేశాలు నిర్వహించారు. ప్రపంచ ఆర్థిక వేదిక ప్రాంగణంలో 16 మంది ప్రపంచ స్థాయి పారిశ్రామిక దిగ్గజాలతో ముఖాముఖి సమావేశమయ్యారు. అలాగే, తొమ్మిదికి పైగా సెషన్లు, ఇతర సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాలు రాష్ట్రానికి పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకురావడంలో దోహదపడతాయని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తంగా మరింతగా ప్రచారం చేసేందుకు రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ విధానాల ప్రభావాన్ని అంచనా వేయడంలో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు కీలకపాత్ర పోషించిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తన పర్యటన సందర్భంగా, యూరప్‌లో నివసిస్తున్న తెలుగు ప్రవాసులతో ప్రత్యేకంగా సమావేశమై వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేశారు.

దావోస్ సదస్సు వేదికగా పలు జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థలకు ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇచ్చి, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను, భవిష్యత్ ప్రణాళికలను ప్రపంచానికి వివరించారు. మొత్తం మీద, ఈ పర్యటన రాష్ట్ర ప్రతిష్టను ఇనుమడింపజేయడమే కాకుండా, భవిష్యత్ పెట్టుబడులకు బలమైన పునాది వేసిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**క్యాప్ జెమిని సీఈఓతో నారా లోకేశ్ భేటీ**

క్యాప్ జెమిని సీఈవో ఐమన్ ఎజ్జట్‌తో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విశాఖపట్నంలో ఇంటిగ్రేటెడ్ ఐటీ డెవలప్ మెంట్ సెంటర్, జీసీసీ, వర్టికల్ బీపీఎం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ యూనివర్సిటీలు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (=×=)తో కలిసి పనిచేయాల్సిందిగా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనపై. క్యాప్ జెమిని సీఈవో సానుకూలంగా స్పందించారు. భారత్ లో ఏఐ, క్లౌడ్-రెడీ వర్క్‌ఫోర్స్ కోసం 45 వేల మంది ఉద్యోగుల నియామక ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఇది త్వరలో కార్యరూపం దాల్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# సోషల్ మీడియాకు పిల్లలను దూరం చేసే యోచన

## ఆస్ట్రేలియా తరహాలో కట్టడికి యత్నం

## సిఎం రేవంత్‌తో ప్రత్యేకంగా నారా లోకేశ్ భేటీ

దావోస్,జనవరి 22:: ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడం పై అక్కడి ప్రభుత్వం డిసెంబరు నుంచి నిషేధం విధించిందని, ఇలాంటి సంస్కరణలు ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చేసేందుకు పరిశీలిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెట్టుబడులే లక్ష్యంగా ఆంధప్రదేశ్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ బృందం దావోస్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. దావోస్‌లో బ్లూమ్‌బర్గ్‌తో లోకేశ్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఒక నిర్దిష్ట వయస్సు కంటే తక్కువ ఉన్న యువకులు అలాంటి ప్లాట్‌ఫామ్‌లలో ఉండకూడదు. ఎందుకంటే వారు బహిర్గతం చేసే కంటెంట్‌ను పూర్తిగా అర్థం చేసుకోలేరు. అందువల్ల, బలమైన, చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ అవసరం కావచ్చు. ఆ దిశగా మేం ఆలోచిస్తున్నాం' అని లోకేశ్ వెల్లడించారు. దావోస్ పర్యటనలోనే ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నారా లోకేశ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. రెండు రాష్ట్రాల్లోని విద్యా సంస్కరణలు, ఐటీ అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధిపై నిర్మాణాత్మక చర్చలు జరిపాం. పరస్పర సహాయ సహకారాలతో దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు అత్యంత వేగంగా వృద్ధి చెందుతాయని విశ్వసిస్తున్నా. వేర్వేరు రాష్ట్రాలుగా పెట్టుబడుల కోసం పోటీ పడినా.. కలిసి కట్టుగా దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపేందుకు ప్రయత్నిస్తున్నాం అని లోకేశ్ తెలిపారు.



# ప్రైవేట్ బస్సు దగ్ధం..

(మొదటి పేజి తరువాయి)

దాటి ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీని బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న వెంటనే బస్సులో మంటలు చెలరేగాయి. అదే సమయంలో అటుగా వెళుతున్న ఓ డీసీఎం డ్రైవర్ దైవదూతలా స్పందించాడు. తన వాహనాన్ని ఆపి, బస్సు అద్దాలు పగలగొట్టి ప్రయాణికులను బయటకు దూకాలని అప్రమత్తం చేశాడు. దీంతో ప్రయాణికులంతా కిటికీల నుంచి దూకి ప్రాణాలను కాపాడుకున్నారు.ఈ క్రమంలో పది మందికి పైగా ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద తీవ్రతకు బస్సు, లారీ పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రయాణికుల లగేజీ మొత్తం కాలి బూడిదైంది. బస్సు డ్రైవర్, లారీ డ్రైవర్, క్లీనర్‌ల మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలిపోయాయి.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, డీసీఎం డ్రైవర్ సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పిందని, లేదంటే మృతుల సంఖ్య భారీగా ఉండేదని అధికారులు, ప్రయాణికులు చెబుతున్నారు.

# కర్ణాటక అసెంబ్లీలో రగడ..

(మొదటి పేజి తరువాయి)అసలు ఏం జరిగిందంటే..అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ప్రసంగించాల్సి ఉంది. సాధారణంగా ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగం కాపీని గవర్నర్ సభలో చదువుతారు. ఈ సంప్రదాయం మేరకు సిద్ధరామయ్య ప్రభుత్వం గవర్నర్ కు ప్రసంగం కాపీ అందించింది. అయితే, అందులో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి చేసిన మార్పులను వ్యతిరేకించింది. కేంద్రం తీరుకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని ఈ ప్రసంగం కాపీలో ప్రస్తావించింది.దీనిని చదివేందుకు నిరాకరించిన గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్.. సింపుల్ గా 'రాష్ట్రం ప్రగతి మార్గంలో నడుస్తోంది.. సమావేశాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా' అంటూ ప్రసంగాన్ని ముగించేశారు. ఆపై సభలో నుంచి వెళ్లిపోతుండగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆయనను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. గవర్నర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్య అని సీఎం సిద్ధరామయ్య కూడా గవర్నర్ పై మండిపడ్డారు.అయితే, కేంద్రానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగాన్ని చదవకూడదని గవర్నర్ సరైన నిర్ణయం తీసుకున్నారంటూ బీజేపీ ఎమ్మెల్యేలు సమర్థించారు. కేంద్ర ప్రభుత్వాన్ని అవమానించాలన్న కాంగ్రెస్ కుటిల ప్రయత్నాన్ని సరిగ్గా తిప్పికొట్టారంటూ గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర కొనియాడారు. గవర్నర్ పట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తనకు సీఎం సిద్ధరామయ్య క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# కోటప్పకొండను దర్శించుకున్న పవన్ కళ్యాణ్

(మొదటి పేజి తరువాయి)



కొటప్పకొండ ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా మల్రాజు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు, దేవాదాయశాఖ ఆర్జేసి చంద్రశేఖర్ ఆజాద్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖరరావు అధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సంప్రదాయబద్దంగా తలపాగా చుట్టగా, ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి ఉత్తరద్వారం నుండి ఆలయంలోకి ప్రవేశించారు. ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, మాజీ ఎమ్మెల్యేలు కిలారు రోశయ్య, జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంటేశ్వరరావు, నియోజకవర్గ ఇంచార్జ్ సయ్యద్ జిలానీ తదితరులు స్వామివారి పూజలో పాల్గొన్నారు.అంతకు ముందు కోటప్పకొండ పర్యటనకు వచ్చిన పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబుతో పాటు జిల్లా అధికారులు, అటవీశాఖ అధికారులు ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు ఘన స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుంచి కోటప్పకొండ ఆలయం వరకు ఆలయం నుంచి నూతన రహదారి ప్రారంభోత్సవం వరకు కూటమి పక్షాల కార్యకర్తలు రోడ్డుకి ఇరువైపులా నిలబడి పూలు, హారతులతో స్వాగతం పలికారు. ప్రజలకు అభివాదం చేస్తూనే ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించారు.

# ఆ కోటరీని నమ్మితే జగన్ ఎప్పటికీ అధికారంలోకి రాలేరు

(మొదటి పేజి తరువాయి)

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చుట్టూ ఉన్న కోటరీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారి వల్లే పార్టీకి ఈ దుస్థితి దాపురించిందని, ఆ కోటరీ మాటలు నమ్మితే జగన్ మళ్లీ అధికారంలోకి రావడం అసాధ్యమని తేల్చిచెప్పారు.గత ఏడాది రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన విజయసాయి రెడ్డి, ఆ నిర్ణయంపై యూ-టర్న్ తీసుకున్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకోవడం లేదని, జూన్ తర్వాత తన రాజకీయ భవిష్యత్ ప్రణాళికలను వెల్లడిస్తానని స్పష్టం చేశారు. లిక్కర్ స్కామ్ విచారణలో భాగంగా ఈడీ అధికారులు తనను ప్రశ్నించారని, అయితే అసలు ఏపీలో లిక్కర్ స్కామ్ జరిగిందని తాను భావించడం లేదని అధికారులకు చెప్పినట్లు వెల్లడించారు. మిథున్ రెడ్డి కోరిక మేరకు శ్రీధర్ రెడ్డి కంపెనీకి సిఫారసు చేసిన మాట వాస్తవమేనని, కానీ రూ.100 కోట్లు ఏర్పాటు చేయాలని జగన్ తనతో ఎన్నడూ చెప్పలేదని ఆయన కుండబద్దలు కొట్టారు.ఈ సందర్భంగా జగన్ చుట్టూ ఉన్న కోటరీపై విజయసాయి రెడ్డి తీవ్ర ఆగ్రహం, ఆవేదన వ్యక్తం చేశారు. "జగన్ చుట్టూ ఉన్న కోటరీ పెట్టే వేధింపులు, అవమానాలు తట్టుకోలేకపోయాను. ఆ కోటరీయే నన్ను పొగబెట్టి నెమ్మదిగా పార్టీ నుంచి బయటకు పంపించింది. కోటరీలోని కొందరు ఇప్పటికీ తింటూనే ఉన్నారు. జగన్ జైలులో ఉన్నప్పుడు పార్టీని అంటిపెట్టుకుని ఉన్న నాకు ఇప్పుడు గౌరవం లేకుండా పోయింది. ఈ కోటరీ మాటలు నమ్మడం కొనసాగిస్తే జగన్ ఎప్పటికీ అధికారంలోకి రాలేరు" అని ఘాటుగా విమర్శించారు.తాను 'నంబర్ 2' అనే మాట వాస్తవమేనని, కానీ, కేవలం తనపై కేసులు వచ్చినప్పుడు, వాటిని ఎదుర్కోవడానికి మాత్రమే తనను నంబర్ 2గా ప్రచారం చేశారని వాపోయారు. కానీ లాభాలు పంచుకోవడంలో మాత్రం తన స్థానం వంద తర్వాతనే అని అన్నారు. ఇక 'ప్రలోభాలకు లొంగిపోయారు' అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు తనను తీవ్రంగా బాధించాయని, ఆ వ్యాఖ్యలను జగన్ వెనక్కి తీసుకుంటేనే తదుపరి ఆలోచన ఉంటుందని షరతు విధించారు.

టీడీపీ కూటమిని విడగొడితేనే జగన్‌కు మళ్లీ అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషణ చేశారు. తనకు విశాఖలో ఒక అపార్ట్‌మెంట్ తప్ప మరేమీ లేదని, ఏడాదిగా వ్యవసాయం చేసుకుంటున్నానని, సంబంధం లేని విషయాల్లో తనను ఇరికించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విజయసాయి రెడ్డి వ్యాఖ్యలు ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

# కేటీఆర్‌కు సిట్ నోటీసులు

(మొదటి పేజి తరువాయి)

ఇంచార్జ్ సోమ భరత్ అందుకున్నారు. తాజాగా కేటీఆర్‌కు ఫోన్‌ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు నోటీసులు జారీ చేయడంతో ఆ పార్టీ వర్గాల్లో మరోసారి కలకలం రేగింది. రెండ్రోజుల క్రితమే బీఆర్ఎస్ కీలక నాయకుల్లో ఒకరైన హరీశ్‌రావును ఇదే కేసులో సిట్ అధికారులు ఏడు గంటల పాటు విచారించిన విషయం తెలిసిందే. తాజాగా కేటీఆర్‌ను పిలవడంతో ఈ కేసు లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయోనన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం సాగిన కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మునిసిపల్, ఐటీ వ్యవహారాల శాఖ మంత్రిగా ఉన్నారు. కాగా ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు, ఐ న్యూస్ ఛానెల్ సీఈఓ శ్రవణ్‌రావుతో పాటు ఈ కేసులో ఇప్పటికే అరెస్టై బెయిల్‌పై విడుదలైన పోలీసు అధికారులు ప్రణీత్‌రావు, తిరుపతన్న, బుజంగరావు, రాధాకిషన్‌రావుల విచారణ లో ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించి వెల్లడించిన అంశాలను ముందు ఉంచుకొని కేటీఆర్‌ను సిట్ అధికారులు ప్రశ్నించే అవకాశం ఉందని తెలిసింది. కాగా కేటీఆర్‌ను ప్రశ్నించే సందర్భాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయం తో పాటు పరిసర ప్రాంతాల్లో పోలీసు అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేశారు. కేటీఆర్‌ను విచారించే విషయమై సిట్ అధిపతి, నగర పోలీసు కమిషనర్ వి.సి సజ్జనార్ తమ విచారణ బృందంలోని అధికారులతో సమావేశమై చర్చించారు. ఈ విచారణలో తమ టీంలోని ఏయే అధికారులు పాల్గొనాలన్న విషయమై శుక్రవారం ఉదయం నిర్ణయం తీసుకుంటారని తెలిసింది.

## రిపబ్లిక్ న్యూస్ కేలండర్ ఆవిష్కరించిన

# ముక్కారూపానంద రెడ్డి



**ఓబులవారిపల్లి జనవరి 22 రిపబ్లిక్ న్యూస్ :**
రైల్వే కోడూరు మండలం రాఘవ రాజాపురం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం రిపబ్లిక్ న్యూస్ క్యాలెండరును ఆవిష్కరించడం జరిగినది, వైయస్సార్ కడప జిల్లా, అన్నమయ్య జిల్లా, ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి ఈ క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఓబులవారిపల్లి మండల మాజీ అధ్యక్షుడు తమ్మిద తిరుపాలు, పారిశ్రామికవేత్తలు తల్లెం వెంకటరమణారెడ్డి, వేమన సుబ్రహ్మణ్యం నాయుడు కోటిమ నాయకులు గుండయ్యనాయుడు, బత్తిని వేణుగోపాల్ రెడ్డి, ఎస్ చంద్రశేఖర్ రాజు పాల్గొన్నారు రిపబ్లిక్ న్యూస్ పత్రికకు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు

# 16 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన రూపానంద రెడ్డి.





**ఓబులవారిపల్లి జనవరి 22 రిపబ్లిక్ న్యూస్.**
మండల కేంద్రం పుల్లంపేట పంచాయతీ నాగులపురి గట్టు వీధిలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి గురువారం భూమి పూజ చేయడం జరిగింది, కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగినది, స్థానిక సర్పంచి శివయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ముఖ్య అతిథులుగా పాల్గొన్న రూపానంద్ రెడ్డిని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డిని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదినారాయణరెడ్డి సేవకప్పి పూలమాలవేసి సన్మానించిన అనంతరం రూపానంద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఈ వీధి రోడ్డును 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించడం జరుగుతున్నదని ఆయన అన్నారు ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అవ్వగానే స్థానిక ప్రజలకు, వాహనదారులకు, పాదాచారులకు, అనుకూలంగా ఉంటుందన్నారు ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ప్రజా సమస్యల పరిష్కారం మాకూటమి ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు ఆయన తెలియజేశారు గ్రామంలో రోడ్లు వీధిలైట్లు త్రాగునీటి సమస్య ఎలాంటి ప్రజా సమస్యలు మా దృష్టికి వచ్చిన సత్వరమే స్పందించి పరిష్కారం దిశగా పనిచేస్తామని, పట్టణము గ్రామము అనే తేడా లేకుండా మౌలిక వసతులు కల్పించడం కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు,ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు మనిక , సంబంధిత శాఖ అధికారులు, సర్పంచ్ శివయ్య, ఆదినారాయణ రెడ్డి, రెడ్డిపల్లి గ్రామస్తుడు ఎల్ఐసి ఏజెంట్ చాపల లక్ష్మీనరసయ్య, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు **ప్రజా దర్బార్ :--** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బారు నిర్వహించడం జరుగుతుందని గురువారం రైల్వే కోడూరు మండలం రాఘవ రాజాపురం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కూడా చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, నియోజకవర్గం పలు ప్రాంతాల నుండి సమస్యల వెనుతులతో పార్టీలకు అతీతంగా ప్రజా దర్బారులో పాల్గొని వినిత పత్రాలు ఆయనకు సమర్పించడం జరిగింది, వినతి పత్రాలు పరిశీలించిన అనంతరం అక్కడికక్కడే పరిష్కారం అయ్యే సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరించడం జరిగినది, అపరిస్కృత సమస్యలను అధికారులకు తెలియజేసి ఆధ్యాసాధ్యుల పరిశీలించి సమస్య పరిష్కారం దిశగా పనిచేయాలని వారికి ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, రెవెన్యూ, మండల అభివృద్ధి, మరియు సచివాలయ అధికారులు కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది,

# కృష్ణయ్యచిత్రపటానికి నివాళులు అర్పించిన రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్.



**ఓబులవారిపల్లి జనవరి 22 రిపబ్లిక్ న్యూస్.** ఓబులవారిపల్లి మండలం చిన్నంపల్లి పంచాయతీ ఎస్సీ కాలనీలోని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గొంట్టు కృష్ణయ్య చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగాళ్ల శాంతయ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన కృష్ణయ్య కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి సానుభూతిని తెలియజేశారు పార్టీ తరఫున మీ కుటుంబానికి చేయూతగా ఉంటామని ఆయన వారికి తెలియ జేశారు, ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కన్వీనర్ కాసల బాలమురళీకృష్ణ, యూత్ కాంగ్రెస్ పెనగలూరు మండల అధ్యక్షులు కొత్తూరు అనిల్ కుమార్, ఓబులవారిపల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొంటు గంగాధర్, నాయకులు గొట్టు వెంకటరమణ, మంద కొండయ్య ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఉమ్మడి కర్నూలు జిల్లా ఎక్సైజ్ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్ ఘనంగా ప్రారంభం

## కర్నూలులో మూడు రోజుల క్రీడా సంబరాలు జాతీయ జెండా రంగుల బెలూన్లతో లాంఛన ప్రారంభం






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 22)**
ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్ మూడు రోజుల పాటు కర్నూలులోని స్పోర్ట్స్ అథారిటీ అవుట్‌డోర్ స్టేడియంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ శ్రీమతి పి. శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై, అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎం. సుధీర్ బాబు సమక్షంలో జాతీయ జెండా రంగుల బెలూన్లను గాలిలోకి ఎగురవేసి స్పోర్ట్స్ మీట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఉద్యోగులు హర్షధ్వానాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా ప్రారంభించారు. అనంతరం మహిళలు, పురుషులకు వేర్వేరుగా నిర్వహించిన 100 మీటర్ల పరుగు పందెం పోటీలను పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అలాగే షాట్‌పుట్ పోటీలు, మహిళలకు ఎన్ని క్రైట్ పోటీలు నిర్వహించారు. తదుపరి వివిధ జట్లకు సీఐలు క్యాప్టెన్లుగా వ్యవహరించి మూడు క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆర్. హనుమంతరావు, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎం. సుధీర్ బాబు, ఏఈఎస్‌లు రాజశేఖర్ గౌడ్, రామకృష్ణారెడ్డి, ఉమ్మడి జిల్లాల సీఐలు, ఎస్‌ఐలు, క్షేత్రస్థాయి సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొని క్రీడా సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కర్నూలులో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం

### విద్యార్థుల్లో ఓటు హక్కుపై విస్తృత అవగాహన

### కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలోని కళాశాలల్లో ఎస్సే, ఎలోక్యూషన్ పోటీలు యువతలో ఓటరు చైతన్యం






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 22)**
దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, 137–కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని వివిధ కళాశాలల్లో విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.
ఈ సందర్భంగా ఎస్సే రచన మరియు ఎలోక్యూషన్ పోటీలు కెవిఅర్ కళాశాల, టౌన్ జూనియర్ కళాశాల, ఉస్మానియా కళాశాల, గవర్నమెంట్ మైనారిటీ కళాశాలల్లో నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ఓటు హక్కు ప్రాముఖ్యత, ప్రజాస్వామ్యంలో ఓటరు బాధ్యతలు, ఓటు ద్వారా దేశాభివృద్ధిలో యువత పాత్ర వంటి అంశాలపై తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తపరిచారు. యువతలో ఓటరు చైతన్యం పెంపొందించడం, అవగాహనతో కూడిన నైతిక ఓటింగ్‌ను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది జాతీయ థీమ్ (మై ఓట్ ఐ యామ్ ఇండియా) కు అనుగుణంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణలో ఎన్నికల నమోదు అధికారులు, కళాశాలల ప్రధానాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు సమన్వయంతో సహకరించారు.

# హలో యువత 'చలో విజయవాడ' నిరుద్యోగ రణభేరిని జయప్రదం చేయండి

### జాబ్ క్యాలెండర్ కోసం యువత రణభేరి -జనవరి 30న 'చలో విజయవాడ'కు ఏఐవైఎఫ్ పిలుపు




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 22)**
ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ సమస్యపై పోరాటానికి సిద్ధమవుతూ జనవరి 30న విజయవాడలో నిర్వహించనున్న "నిరుద్యోగ రణభేరి చలో విజయవాడ" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు యువతకు పిలుపునిచ్చారు.
ఈరోజు కర్నూలులోని సీఆర్ భవన్ లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ రణభేరికి సంబంధించిన గోడపత్రికను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగ యువత తీవ్ర నిరాశలో మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, జాబ్ గ్యారంటీ బాబు సూరిటీ అంటూ హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.
ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం, నిరుద్యోగ భృతి అమలు చేయకపోవడం, ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదలలో నిర్లక్ష్యం వల్ల లక్షలాది మంది యువత సంవత్సరాల తరబడి ఎదురుచూపుల్లోనే మగ్గిపోతున్నారని పేర్కొన్నారు. యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా విజయవాడలో భారీ స్థాయిలో నిరుద్యోగ రణభేరి నిర్వహిస్తున్నామని తెలిపారు.
ఏఐవైఎఫ్ నగర అధ్యక్షకార్యదర్శులు నాగరాజు, బిషన్న మాట్లాడుతూ తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతి అమలు చేయాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాలను రద్దు చేసి శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. "కొలువులోకై కొట్లాడుదాం రండి!" అనే నినాదంతో జనవరి 30న విజయవాడకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి, అఖిల్, శివ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారికి పునర్జన్మ

### జీజీహెచ్ చిన్నపిల్లల వార్డు వైద్యుల ఘనత

### వైద్యులు, నర్సులను అభినందించిన సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత



**అనంతపురం వైద్యం, జనవరి 22,( రిపబ్లిక్ న్యూస్ ):**
అనంతపురంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి చిన్నపిల్లల విభాగం వైద్యులు, స్టాఫ్ నర్సులు మరో అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరుకున్న తొమ్మిది సంవత్సరాల వైష్ణవికి పునర్జన్మను ప్రసాదించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి.మల్లీశ్వరి, ఆర్ఎంఓ డాక్టర్ గుజ్జల హేమలత, చిన్నపిల్లల విభాగం హెచ్.ఓ.డీ డాక్టర్ రవి కుమార్ విలేకరులకు గురువారం వివరించారు. కనగానపల్లి మండలం మద్దెలచెరువు గ్రామానికి చెందిన తొమ్మిది సంవత్సరాల వయసు గల వైష్ణవి డిసెంబర్ 20న జ్వరం, ఒంటిమీద దద్దుర్లు, మూర్ఛ, అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు అనంతపురంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు వెంటనే చిన్న పిల్లల వార్డులో అడ్మిట్ చేసుకొని రక్త పరీక్షలు, స్కానింగ్ పరీక్ష చేసి చిన్నారి స్క్రబ్ టైఫాస్, మెదడువాపు, తీవ్రమైన నిమోనియాతో బాధపడుతున్నట్లు గుర్తించి పీఐసీయూలోని వెంటిలేటర్ పై ఉంచి నాలుగు రోజుల పాటు నిరంతర వైద్య సేవలు అందించారు కాస్త కోలుకున్న తర్వాత పీఐసీయూ స్టెప్ డౌన్ అనంతరం సాధారణ వార్డులో ఉంచి 34 రోజుల పాటు నిరంతరంగా అందించిన చికిత్సతో చిన్నారి పూర్తి ఆరోగ్యంగా కోలుకుంది. ఈ సందర్భంగా వైష్ణవి తల్లి మాట్లాడుతూ పెద్దాసుపత్రిలోనే చిన్న పిల్లల విభాగం వైద్యులు, స్టాఫ్ నర్సులు మా బిడ్డను బతికించారు. వాళ్ళు దేవుళ్ళతో సమానమని భావోద్వేగంతో చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి చిన్నపిల్లల వార్డు వైద్య బృందం డా. సంజీవప్ప, డా. ప్రవీణ్ దేన్ కుమార్ డా. భాస్కర్ నాయక్, డా. శ్రీనివాస్ డా.మమత, డా.రాధిక, పీజీ స్టూడెంట్స్, స్టాఫ్ నర్స్ లను సూపరింటెండెంట్ మల్లీశ్వరి, ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత అభినందించారు.

# కక్ష గట్టి సస్పెండ్ చేస్తారా

## దళితులు ప్రధానోపాధ్యాయులుగా చేయడం నేరమా : ఆర్జెడి శ్యాముల్ ఖబర్దార్

### అక్రమ కేసులపై న్యాయపోరాటం చేస్తా -రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు నిర్బంధం

### ఉపాధ్యాయ వృత్తికి అవమానం -నల్ల గంగోళ్ల నరసింహులు ఆవేదన

### అక్రమ సస్పెండ్ ను ఎత్తివేయాలి -నల్ల గంగోళ్ళ నరసింహులు డిమాండ్



**పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (టోపీ పెట్టుకున్న వ్యక్తి నల్ల గంగోళ్ల నరసింహులు )ను నిర్బంధించిన ఎంఈఓ 1 తారా చంద్ర నాయక్ గార్లదిన్నె (మం) అనంతపురం జిల్లా**

**అనంతపురం జనవరి 22,( రిపబ్లిక్ న్యూస్ ):**
ఉమ్మడి అనంతపురం జిల్లా ఓడిసి మండలంలోని కొండకమర్ల గ్రామవాసి అయిన నల్ల గంగోళ్ల నరసింహులునిరుపేద దళిత కుటుంబం.1994 డిఎస్సిలో జిల్లా ర్యాంకు సాధించిన గంగోళ్ల నరసింహులు ఇంటర్ టిటిసిలో
మొదటిగా సెకండరీ గ్రేట్ ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించారు. తల్లిదండ్రులు కూలి నాలి చేసుకొనే వారు. ముగ్గురు అన్నదమ్ముల్లోని మూడవ వ్యక్తి అయిన నరసింహులు ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తూ సమైకాంధ్ర ఉద్యమం కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కుటుంబ సమేతంగా రెండున్నర నెలలపాటు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచ సమైక్య కుటుంబం అని పేరుగాంచారు. (వరల్డ్ యునైటెడ్ ఫ్యామిలీ). అందులో భాగంగా అనేక సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు.
అప్పట్లో జిల్లా కలెక్టర్ కోన శశిధర్ అభినందిస్తూ లేఖ కూడా రాశారని వారు తెలిపారు.2016లో రాష్ట్ర, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మొదటి స్థానం సాధించారు. అందులో భాగంగా అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం పాత కల్లూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఎంపీపీ స్కూల్ నందు ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నల్ల గంగోళ్ళ నరసింహులు మాట్లాడుతూ1995 జూలై 3 న తాను సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా విధుల్లోకి చేరానని పేర్కొన్నారు. అందులో భాగంగా 2011లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు నుండి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందారు. అయితే 2011లో పదోన్నతి పొందిన సందర్భంగా నాలుగు ఇంక్రిమెంట్లను పొందాల్సి ఉంది. అయితే కేవలం మూడు ఇంక్రిమెంట్లను మాత్రమే అప్పట్లో అందజేసి మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్లు చేతులు దులుపుకున్నారు. ఎస్ ఆర్ లో మూడు ఇంక్రిమెంట్లను మాత్రమే నమోదు చేసి, ఇష్ట సారంగా వ్యవహరించారు.


సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు నుండి
మండల ఎంపీపీ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన నల్ల గంగోళ్ల నరసింహులు పై కుల వివక్ష చేతనే విద్యాశాఖ ఉన్నత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు.2011 నుండి 05.9.2018 వరకు రూ.92,225 వేలు రావాల్సి ఉన్నటువంటి బిల్లును
సెట్టూరు మండలంలోని యాటకల్లు గ్రామంలో మండల ఎంపీపీ స్కూలు నందు పనిచేస్తున్నటువంటి బలిజ శెట్టి నరసింహులు బ్యాంకు ఖాతా, ఎంప్లాయ్ ఐడి నెంబర్ వేసి,
ఆ బిల్లు లోపల నల్ల గంగోళ్ల నరసింహులు అని రాసి ఉంది కానీ ఆ బిల్లు మొత్తం అమౌంటు రూ.92,225 రూపాయలను బలిజ శెట్టి నరసింహులు ఖాతాలో జమ చేసేందుకు ఉన్న ఫైళ్లను కళ్యాణదుర్గం ట్రెజరీలోకి పంపడం జరిగింది. వాటిని తెలుసుకొన్న ట్రెజరీ అధికారులు నల్ల గంగోళ్ల నరసింహులకు తిరిగి వెనక్కి ఇవ్వడం జరిగింది.
అదే బిల్లు తీసుకున్న నల్ల గంగోళ్ళ నరసింహులు తిరిగి సెట్టూరు మండలం ఎంఈఓ శ్రీధర్ గారికి ఇవ్వడం జరిగింది. సదరు ఎంఈఓ ఈ ట్రెజరీ బిల్లు తప్పు ఉన్నట్లు గమనించి, ట్రెజరీ బిల్లును తిరిగి చేయించుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. విసిగి వేశారి పోయిన గంగోళ్ళ నరసింహులు అప్పటి జిల్లా కలెక్టర్ వీర్యపాండన్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.

### పొంతనల్లేని క్లారిఫికేషన్ లెటర్ లు ఇచ్చారు

జిల్లా కలెక్టర్ స్పందించి ఎంఈఓ శ్రీధర్ బలిసి శెట్టి నరసింహులు , ఎస్ జి టి శివానంద వీరి ముగ్గురికి సోకాజ్ నోటీసులు జారీ చేశారు. 2018లో డీఈఓ కార్యాలయం ముందు గంగోళ్ళ నరసింహులు ధర్నా చేయడం జరిగింది.సోకాజ్ నోటీసులు తీసుకున్న ఆ ముగ్గురు వ్యక్తులు నల్ల గంగోళ్ల నరసింహులు పై కక్షగట్టి ఉద్యోగ పదోన్నతి పొందాల్సినటువంటి ఇంక్రిమెంట్లను రానివ్వకుండా అడ్డుపడుతున్నారని గంగోళ్ల నరసింహులు ఆవేదన వ్యక్తం చేశారు.ఎంఈఓ శ్రీధర్ 12 సంవత్సరాల ఇంక్రిమెంట్లను కనపరచకుండా ఒక పొంతనల్లేని క్లారిఫికేషన్ లెటర్ ఇవ్వడం జరిగింది. అదే సమయంలో డిఇఓ కార్యాలయంలో ఉన్న ఆడిటర్ రామచంద్రారెడ్డితో డీఈఓ జనార్ధన చార్యులు కలిసి పిరియాడికల్ ఇంక్రిమెంట్ కనబరచకుండా పొంతనలేని క్లారిఫికేషన్ లెటర్ నల్ల గంగోళ్ళ నరసింహులకు ఇచ్చి ధర్నా విరమింప చేశారు. తరువాత అనంతపురం డీఈఓ గా వచ్చిన శ్యాముల్ ముందు మరొకసారి ధర్నా చేయడం ప్రారంభించారు. 2020 మార్చి 5 నుండి 6 నెలల పాటు నల్ల గంగోళ్ల నరసింహులను అప్పట్లో సస్పెండ్ చేయడం జరిగింది.

### కడప ఆర్జెడి ఖతర్నాక్ శ్యాముల్

హైకోర్టుకు వెళ్లిన నల్లగంగోళ్ళ నరసింహులను ఎలాగైనా తొక్కేయాలని సంబంధిత ఎంఈఓ అధికారులను ఆర్ జె డి శ్యాముల్ చీకటి కోణం నడిపిస్తున్నారు. ఆ చీకటి కోణంలో ఆర్జెడి శ్యాముల్ కు అమ్ముడుపోయిన కొంతమంది ఎంఈఓ లు, కొంతమంది డి ఈ వోలు చాప కింద నీరుల ఈ వ్యవహారాన్ని నడిపించడం ఎంతో దుర్మార్గమైన చర్య. అందుకు నల్ల గంగోళ్ల నరసింహులు కుటుంబం బలైంది.ఆర్జెడి శ్యాముల్ నియంత కక్షకు 6 నెలల



**పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు నల్ల గంగోళ్ల నరసింహులు**

నుండి అక్రమ కేసులతో, అన్యాయంగా సస్పెండ్ గురైన ఆ కుటుంబం రోడ్డున పడింది. అందులో భాగంగా కడప ఆర్జెడి శ్యాముల్ ఆదేశాలతో రాప్తాడు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ పి మల్లికార్జున నల్ల గొంగోళ్ళ నరసింహులు పై కక్షగట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. రాప్తాడు ఎంఈఓ మల్లికార్జున, గార్లదిన్నె ఎంఈఓ తారా చంద్ర నాయక్ ఇద్దరు కలిసి అదే సమయంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను తప్పుదోవ పట్టించారు. ఈ వ్యవహారాన్ని అంతా కడప ఆర్జేటి శామ్యూల్ వెనకుండి నడిపిస్తున్నాడు. తనకు న్యాయంగా రావాల్సిన ఇంక్రిమెంట్ కొరకు 2025 ఫిబ్రవరి నెలలో గార్లదిన్నె ఎంఈఓ లకు సమర్పించుకున్నారు.2025 మార్చిలో తనకు న్యాయంగా రావలసిన ఇంక్రిమెంట్ కొరకు డీఈవో ప్రసాద్ బాబు గారికి వినతి పత్రం అందజేశారు. పై అధికారులు స్పందించినందుకుగాను డబ్ల్యుపి. 13657/2025 (09.05.2025) న హైకోర్టును ఆశ్రయించారు. స్పందించన అధికారులు 6 మందికి హైకోర్టు నోటీసులు పంపడం జరిగింది.నల్ల గంగోళ్ల నరసింహులు హైకోర్టు పోవడం వలన కడప ఆర్జెడి శ్యాముల్ కోపోద్రికులై
కక్షగట్టి ఉద్దేశపూర్వకంగానే ఎలాగైనా ఆయన్ను విధులనుంచి తొలగించేందుకు పన్నాగం పన్నారు.
అందులో భాగంగానే గార్లదిన్నె ఎంఈఓ 2 వెంకటరమణ నాయక్ చిందులు తొక్కుతూ గార్లదిన్నె మండల ఉపాధ్యాయుల వాట్సప్ గ్రూపు నందు 31.05.2025 న నల్ల గంగోళ్ల నరసింహులు కేసులో ఇరికించారని తప్పుడు ప్రచారం చేశాడు.నాకు ( నల్ల గంగోళ్ల నరసింహులు ) కు రావలసిన ప్రతి సంవత్సరం వార్షిక ఇంక్రిమెంట్ కొరకు 2025 జూలై 3 న వాట్సాప్ గ్రూపు నందు గార్లదిన్నె ఎంఈఓ తారా చంద్రనాయక్ ను కోరడం జరిగింది. వీటికి స్పందించిన ఎంఈఓ తారా చంద్రనాయక్ వాట్సప్ గ్రూపులలో పెట్టడం సరైనది కాదు మీరు కార్యాలయానికి వచ్చి వినతిపత్రం అందజేయాలని కోరారు. వాటి మేరకు 03.07.2025 న వినతి పత్రాన్ని తీసుకొని గార్లదిన్నె ఎంఈఓ కార్యాలయానికి వెళ్లడం జరిగింది.సాయంత్రం 4.20 నుండి 4.50 వరకు అధికారుల అందరి ముందు నువ్వు దేని కింద అయినా పడి చచ్చిపో.... నువ్వు హైకోర్టుకు పోయి నోటీసులు పంపించే అంత మగాడివా... అంటూ నోటికి వచ్చినట్లు దుర్భాషలాడి దాడి చేయడానికి ప్రయత్నించారు. అక్కడున్న సదరు ఉద్యోగస్తులు మౌనం పాటించారు.

### మూడు రోజుల్లోనే 31 రికార్డులు అప్డేట్ చేయాలి

04.07.2025 పాత కల్లూరు లోనే ప్రైమరీ పాఠశాలలో పనిచేస్తున్నప్పుడు ఎంఈఓ 2 వెంకటరమణ నాయక్ వచ్చి పొంతనలేని మొదటి మేమో ఇవ్వడం జరిగింది. రెండో మెమో 14.07.2025 న సిఆర్పి గోపాలయ్యకి ఇచ్చి నల్ల గంగోళ్ల నరసింహులకు ఇవ్వమని చెప్పి మూడు రోజులలోనే 31 రికార్డులను అప్డేట్ చేసి ఇవ్వమని డిమాండ్ చేశారు.మూడు రోజుల్లోనే 31 రికార్డులు అప్డేట్ చేసేందుకు ఇచ్చిన ఫైళ్లను అంత త్వరగా ఒకే వ్యక్తి అధిక ఒత్తిడికి గురైన నేను ( గంగోళ్ల నరసింహులు) నా కుమారుడు అయిన ఎన్జీ విశ్వనాథును వెంటబెట్టుకుని పాఠశాలకు వెళ్లాను. 15.07.2025 న గార్లదిన్నె పాఠశాల రికార్డులను బ్యాంకు స్టేట్మెంట్ ను తీసుకొని వస్తుండగా ఎంఈఓ 1 తార చంద్ర నాయక్, ఎంజీఓ 2 వెంకటరమణ నాయక్ ఇద్దరు నడిరోడ్డులో ద్విచక్ర వాహనాన్ని అడ్డంపెట్టి ఎక్కడికి వెళ్లావు ఆపు అంటూ దుర్భాషలాడారు. భయభ్రాంతులకు గురైన తండ్రి కొడుకులిద్దరూము కలిసి పాఠశాలకు వెళ్ళాము. తరువాత నా కొడుకుని చూసి రౌడీలను తెలుసుకొని వచ్చారంటూ దుర్భాషలాడారు ఎంఈఓ లు ఇద్దరు. ఎంఈఓ తీస్తున్నటువంటి సెల్ ఫోన్ తీసుకొని విశ్వనాథ్ కింద పడేశారు. వీటిని కక్షగట్టిన ఎంఈఓ లు ఇద్దరు కలిసి అదే రోజున మధ్యాహ్నం 12 గంటల పది నిమిషాల నుంచి దాదాపు రెండు గంటలసేపు రూములో తండ్రి కొడుకులను అయినటువంటి మమ్మల్ని ఎంఈఓ లు ఇద్దరు అక్రమంగా బంధించి పోలీసులకు సమాచారం అందజేశారు. అనంతపురం జిల్లా గార్లదిన్నె మండల పోలీసులు వచ్చి గంగోళ్ల నరసింహులు, విశ్వనాథుల పై గార్లదిన్నె పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఏ 1,ఏ 2 గా ఎఫ్ఐఆర్ నమోదులో పొందుపరిచారు. ఆ తరువాత 21.07.2025 నుండి ప్రధానోపాధ్యాయునిగా నల్లగంగోళ్ళ నరసింహులను సస్పెండ్ చేయడం జరిగింది.గార్లదిన్నె ఎస్సై గౌస్ మహమ్మద్ భాష, శింగనమల సి ఐ కౌలుట్లయ్య ఇద్దరు కలిసి ఎంఈఓ లు, డీఈవోల ఒత్తిడి మేరకు ప్రధానోపాధ్యాయుడు గంగోళ్ల నరసింహులు, ఎన్జీ విశ్వనాథులపై అక్రమంగా కేసులను బనాయించారు.ఏ తప్పు చేయని ప్రధానోపాధ్యాయుడు పై తప్పుడు కేసులు పెట్టి, భయభ్రాంతులకు గురిచేస్తూ చిత్రహింసలకు



**2016లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా నల్ల గంగోళ్ల నరసింహులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న దృశ్యం**




**18.10.2019 లో ఖతర్నాక్ శ్యాముల్ కు ఇంక్రిమెంట్ కొరకు వినతి పత్రం అందజేస్తున్న నల్ల గంగోళ్ల నరసింహులు**

గురిచేస్తున్నటువంటి పోలీసులపై జిల్లా ఎస్పీ జగదీష్ చొరవచూపి తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ వ్యక్తులు కోరారు. జిల్లా ఎస్పీ తమకు న్యాయం చేయని పక్షాన తమ కుటుంబం మొత్తం ఆత్మహత్యే శరణమని వేడుకొన్నారు. కావున దయచేసి జిల్లా ఎస్పీ మా కుటుంబాన్ని కాపాడాలని నల్ల గంగోళ్ల నరసింహులు విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ ఏ మేరకు చొరవ చూపి నల్ల గంగోళ్ళ కుటుంబాన్ని ఆదుకుంటారో వేచి చూడాల్సిందే....



**జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు పై కక్షపూర్వకంగా కేసు నమోదు చేసేందుకు పోలీస్ స్టేషన్కు పిలుచుకు వెళ్తున్న గార్లదిన్నె మండల ఎస్ ఐ గౌస్ మహమ్మద్ భాష తదితరులు**

## బొలికొండి రంగనాథ్ స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ



**గుత్తి జనవరి 22 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు ఆలూరు పట్టణం నందు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వారి తనయుడు గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిసి గుత్తి మండలం తొండపాడు గ్రామంలో జరగబోయే 26నుంచి ఫిబ్రవరి 3 తారీకు వరకు జరగబోయే శ్రీ బొలికోండి రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జయరాం వారి తనయుడు ఈశ్వర్ ను ఆహ్వానించారు అలాగే ఎమ్మెల్యే చేత బ్రహ్మోత్సవ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వారి తనయుడు యువనేత ఈశ్వర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ బొలికొండి రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు భక్తాధులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ బొలికొండి రంగనాథ స్వామి దేవాలయం ఈవో శోభ , తొండపాడు సీనియర్ నాయకుడు బి చిన్న రెడ్డి యాదవ్, బి రంగస్వామి రెడ్డి యాదవ్, డీలర్ దేగ మద్దిలేటి, గుత్తి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు లాయర్ సోమశేఖర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యాశాఖ అధికారి ఎంఈఓ బి రవి నాయక్ చేతులమీదుగా రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆర్ ఇ ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**గుత్తి జనవరి 22( రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి మండల విద్యాశాఖ అధికారి బి రవి నాయక్ చేతులమీదుగా రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఇ ఎఫ్) క్యాలెండర్ను ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఇ ఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గారు మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను, ఆలోచన విధానాలను కొనసాగిస్తామన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం, సామాజిక న్యాయం వర్ధిల్లాలి. అనే నినాదాలు చేయడం జరిగింది. క్యాలెండర్ లో సాధారణ సెలవులతో పాటు ప్రత్యేకంగా మహనీయులు యొక్క జయంతి, వర్ధంతిలను పొందపరచడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ,



బీసీ మరియు మైనార్టీ అన్ని శాఖల ఉద్యోగస్తులను ఐక్యం చేయడానికి, వారి సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం ఆర్ ఇ ఎఫ్ కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ ఇ ఎఫ్ గుత్తి డివిజనల్ ఇంచార్జ్ జి శ్రీధర్ గౌడ్ అహోబిలేసు పెద్దిరెడ్డి యాదవ్ హనుమన్న బీఎస్పీ రామాంజనేయులు మల్లికార్జున మాదన్న రవి,నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ట్యూమర్ శస్త్రచికిత్స విజయవంతం

## ఎండోక్రైనాలజీ విభాగం ద్వారా ఆరు సంవత్సరాల బాధ నుంచి విముక్తి పొందిన యువతి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 22)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఎండోక్రైనాలజీ విభాగం అరుదైన వ్యాధికి సంబంధించిన ట్యూమర్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి మరో వైద్య విజయాన్ని నమోదు చేసింది. అనంతపూర్ జిల్లా హెచ్. సిద్ధాపురం గ్రామానికి చెందిన మంగళి తులసి గత ఆరు సంవత్సరాలుగా తీవ్రమైన శరీర నొప్పులు, కండరాల బలహీనతతో బాధపడుతూ చివరకు మంచానికే పరిమితమయ్యారు.



పలు ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందినప్పటికీ ఆమె ఆరోగ్యంలో ఎలాంటి మెరుగుదల కనిపించలేదు. ఈ నేపథ్యంలో కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆమెకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించగా, "ట్యూమర్ ఇండ్యూస్డ్ ఆస్టియోమలేసియా" అనే అరుదైన వ్యాధి ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఆధునిక గాలియం68 డోటాటేట్ పీఈటీ స్కాన్ ద్వారా ప్రీసాక్రల్ ప్రాంతంలో ట్యూమర్‌ను గుర్తించారు.
ఎండోక్రైనాలజీ మరియు సర్జికల్ ఆంకాలజీ విభాగాల వైద్యులు సమన్వయంతో మల్టీడిసిప్లినరీ విధానంలో చికిత్స అందించి, శస్త్రచికిత్స ద్వారా ట్యూమర్‌ను పూర్తిగా విజయవంతంగా తొలగించారు. శస్త్రచికిత్స అనంతరం కేవలం 24 గంటల్లోనే రోగి ఆరోగ్య పరిస్థితిలో గణనీయమైన మెరుగుదల కనిపించిందని, రక్తంలోని కీలక విలువలు సాధారణ స్థాయికి చేరుకున్నాయని వైద్యులు తెలిపారు.వైద్య చికిత్స అనంతరం ఒక వారం వ్యవధిలోనే ఆమె స్వయంగా నడవగలిగే స్థాయికి చేరుకొని, రోజువారీ పనులను తానే చేసుకునే స్థితికి చేరుకోవడం ప్రభుత్వ వైద్య వ్యవస్థ సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచిందని ఆసుపత్రి అడిషనల్ డి.ఎం.ఈ & సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా అత్యాధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యుల సేవలతో అరుదైన వ్యాధులకు సైతం విజయవంతమైన చికిత్స అందించడం సాధ్యమవుతోందని తెలిపారు.
ఈ విజయవంతమైన శస్త్రచికిత్సలో కీలక పాత్ర పోషించిన ఎండోక్రైనాలజీ మరియు సర్జికల్ ఆంకాలజీ విభాగాల వైద్య బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఆర్.ఎం.ఓ డా. పద్మజ, డా. వెంకటరమణ, ఎండోక్రైనాలజీ విభాగపు హెచ్ఓడి డా. శ్రీనివాసులు, సర్జికల్ ఆంకాలజిస్ట్ డా. చైతన్య, డా. బిసన్న తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయండి





**చిప్పగిరి, జనవరి, 22,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి 23వ తేదీ జరుగు యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని చిప్పగిరి మండల కన్వీనర్ కొండా పురుషోత్తం పిలుపునిచ్చారు, గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి మాజీ ఇంచార్జ్ వైకుంఠ ప్రసాద్ యువ నాయకుడు సాయి దినేష్ ఆధ్వర్యంలో ఆలూరు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఈ కార్యక్రమం జరుగుతుందని, పుట్టినరోజు సందర్భంగా బైక్ ర్యాలీ మరియు రక్తదాన శిబిరంలో పాల్గొనాలని, నేను మండల కన్వీనర్ గా ప్రమాణస్వీకారం ఉంటుందని, అదేవిధంగా పదవులు పొందిన అన్ని కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# జర్నలిస్టులకు నివాస స్థలాలు మంజూరు చెయ్యాలి



**గుత్తి జనవరి 22( రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి మండల వర్కింగ్ జర్నలిస్టులు గురువారం గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ను ఆలూరు పట్టణం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రతి జర్నలిస్టుకు ఇంటి నివేశ స్థలాలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే కు విన్నవించారు. అనంతరం 2009లో అప్పటి ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన ఇండ్ల పట్టాల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# సబ్ జైలును తనిఖీ చేసిన న్యాయసేవాధికారి రాజశేఖర్

**గుత్తి జనవరి 22 : (రిపబ్లిక్ న్యూస్)**



అనంతపురం జిల్లా గుత్తి పట్టణం లోని స్పెషల్ సబ్ జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజశేఖర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ఆయన జైలులోని వంటగది, బ్యారెక్కులు మరియు ఇతర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడి పరిస్థితులను స్వయంగా సమీక్షించారు. అనంతరం ఆయన ఖైదీలతో ముఖాముఖిగా మాట్లాడి, వారికి అందుతున్న ఆహారం, వైద్యం మరియు ఇతర ప్రాథమిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఖైదీలకు ఏవైనా చట్టపరమైన ఇబ్బందులు ఉన్నాయా లేదా అనే విషయాలను ఆరా తీయడంతో పాటు, వారి సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. జైలులో ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాల పట్ల ఆయన ఈ సందర్భంగా సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారి మహేశ్వరుడుతో పాటు ఇతర జైలు సిబ్బంది పాల్గొని, తనిఖీకి సంబంధించిన వివరాలను అందించారు.

# జనసేన పార్టీలో తెలంగాణ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి చేరికలు



**రాయికల్ పట్టణం జనవరి 22( రిపబ్లిక్ న్యూస్)**



ఆంధ్రప్రదేశ్లోని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధిని చూసి తెలంగాణలోని వారి నాయకత్వంలో నడవాలి అని. జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై కరీంనగర్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ చొప్పదండి నాయకులు మొగిలిపాలెం రమేష్. ( బి ఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్) రాష్ట్ర యువజన నాయకులు రవీందర్ రెడ్డి. మాధవ రెడ్డి గారు నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు శివారెడ్డి చల్ల ఆధ్వర్యంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ తల్లూరి మరియు రాష్ట్ర ఇన్చార్జి మెమోరీ శంకర్ గౌడ్ వారి సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. వారితోపాటు తడగొండ నర్సింగ్ బాబు ( జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ ) కట్కూరు మల్లేశం ( ఉదయ్ కట్కూరి ఫౌండేషన్ చైర్మన్) మాజీ సర్పంచ్ ధర్మేందర్. జనసేన పార్టీలో చేరటం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల సురేష్ రెడ్డి. బండి నరేష్. విద్యార్థి నాయకులు పెంటాల మహేష్. రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# సాంకేతికతతో నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

## మహిళల భద్రత, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక దృష్టి

## జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్









**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 22)**
నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల వేగవంతమైన దర్యాప్తు, నేరస్థుల గుర్తింపులో ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పోలీసు అధికారులకు ఆదేశించారు.గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్యలు, ప్రాపర్టీ, చీటింగ్, రోడ్డు ప్రమాదాలపై సమీక్షించి వాటి పరిష్కారానికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు.మహిళల భద్రతకు గట్టి చర్యలు తీసుకోవాలని, ప్రతి రోజు కనీసం రెండు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవ్వాలని సూచించారు. సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సచివాలయ గ్రామ, వార్డు మహిళా పోలీసులతో సమన్వయంతో పనిచేయాలన్నారు.దొంగతనాలు, ప్రాపర్టీ కేసులను త్వరగా చేధించి రికవరీలు పెంచాలని, కేసుల దర్యాప్తులను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. దర్యాప్తుల్లో నాట్‌గ్రిడ్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించాలన్నారు.పోక్సో కేసుల్లో తప్పనిసరిగా 60 రోజుల్లోపు ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని, అలసత్వం వహిస్తే ఛార్జ్ మెమోలు జారీ చేస్తామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.
మిస్సింగ్ కేసులు, చీటింగ్, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, ఎస్సీఎస్టీ కేసులు, ప్రాపర్టీ కేసులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కోర్టుల్లో ఉన్న పెండింగ్ కేసులు త్వరగా ట్రయల్‌కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ మరింత బలోపేతం చేయాలని సూచించారు.
గత నెలలో వివిధ కేసుల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డీఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, దుర్గాప్రసాద్, హేమలత, భార్గవి, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల బోధనేతర సిబ్బంది సంఖ్య పెంచాలి

**నూతన పరిపాలన అధికారిని నియమించాలని డిమాండ్**

**విద్యార్థుల సమస్యల పట్ల బాధ్యత తీసుకోండి**

**ఏఐఎస్ఏ జాతీయ కార్యవర్గ సభ్యులు వేమన**

**అనంతపురం జనవరి 22,( రిపబ్లిక్ న్యూస్ ):**
అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని అల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ( ఏఐఎస్ఏ ) జాతీయ కార్యవర్గ సభ్యులు వేమన పేర్కొన్నారు. అందులో భాగంగా గురువారం నాయకులు రాష్ట్ర సహాయ కార్యదర్శి భీమేష్ తో కలిసి ఆంధ్రప్రదేశ్ కళాశాల విద్యా శాఖ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా గారికి వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆర్ట్స్ కాలేజ్) కళాశాల అనేక సంవత్సరాలుగా విద్యార్థులకు నాణ్యమైన విద్య



అందిస్తున్నప్పటికీ, ప్రస్తుతం కొన్ని కీలక పరిపాలనా సమస్యల వల్ల కళాశాల నిర్వహణ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. ముఖ్యంగా కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ , సీనియర్ అసిస్టెంట్ పోస్టులను అదనంగా పెంచలన్నారు కార్యాలయ పనులు సక్రమంగా జరగడం లేదు విద్యార్థుల సర్టిఫికెట్లు, స్కాలర్‌షిప్ పనులు, పరీక్షలకు సంబంధిం చిన దస్త్రాలు, అధ్యాపకుల సేవలన్నీ ఆలస్యం అవుతున్నాయన్నారు.

**అనేక సంవత్సరాలుగా ఒకే వ్యక్తి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్**
అవసరమైన సిబ్బంది లేకపోవడం వల్ల ఉన్న ఉద్యోగుల పై పని భారమూ పెరిగి, పరిపాలనలో గందరగోళ పరిస్థితి నెలకొంది కావున వెంటనే జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ పోస్టులను కేటాయించాలని కోరుతున్నామన్నారు. అలాగే కళాశాలలో అనేక సంవత్సరాలుగా ఒకే వ్యక్తి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా కొనసాగుతున్నారని, దీని వల్ల పారదర్శకత లోపించడం , నిర్ణయాలలో ఆలస్యం,విద్యార్థులు, సిబ్బందికి అనవసరమైన ఇబ్బందులు ఎదురవు తున్నాయన్నారు. ఒకే వ్యక్తి దీర్ఘకాలం అదే పదవిలో ఉండడం వల్ల ఆరోగ్యకరమైన పరిపాలన జరగడం కష్టమవుతోందన్నారు. అందువల్ల ప్రస్తుతం ఉన్న అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌ను మార్చి , నూతన అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యం :తొలి జిల్లా బాడీ సమావేశంలో గుడిశే కృష్ణమ్మ

## ప్రతి రెండు నెలలకు పార్టీ సమావేశాలు నాగరాజు యాదవ్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 22)**
కర్నూలు జిల్లాలో ఈరోజు జరగనున్న తొలి జిల్లా తెలుగుదేశం పార్టీ బాడీ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా పార్టీ అధ్యక్షురాలు గుడిశ కృష్ణమ్మ మాట్లాడారు. జిల్లా బాడీ తొలి నెలను విజయవంతంగా పూర్తి చేసుకుందని, త్వరలో ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా బాడీ రెండేళ్ల పాటు కొనసాగుతుందని, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకే ఈ బాడీలో స్థానం ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.
జిల్లా అభివృద్ధి కోసం సంబంధిత మంత్రి భారీ పెట్టుబడులు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని, రాష్ట్రం మొత్తం "ఏపీ ముందుకు" అనే నినాదంతో అభివృద్ధి పథంలో సాగుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి చెందుతుందనే నమ్మకం ప్రజల్లో బలంగా ఏర్పడిందన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి మరో ఏడాది



నరంలో ప్రజల మధ్యకు వస్తానని చెబుతున్నారని, అయితే ప్రజల కోసం ఏమి చేయబోతున్నారో స్పష్టంగా చెప్పాలని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి మారాలని సూచించారు. సరైన సలహాలు, సూచనలు ఇస్తే ప్రభుత్వం స్వీకరించేందుకు సిద్ధంగా ఉందని, తప్పుడు ప్రచారాన్ని మాత్రం సహించబోమని హెచ్చరించారు."సూపర్ సిక్స్" హామీలతో పాటు చెప్పని హామీలను కూడా ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్న కృష్ణమ్మ, ప్రతిపక్ష హోదా లేకపోయినా ప్రజల కోసం నిజంగా పనిచేయాలంటే ప్రభుత్వానికి నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని జగన్‌కు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా జనరల్ సెక్రెటరీ నాగరాజు యాదవ్ మాట్లాడుతూ, కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ పూర్తి స్థాయి బాడీ ఏర్పాటైన అనంతరం 42 మంది సభ్యులతో ప్రతి రెండు నెలలకు ఒకసారి పార్టీ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. దీనివల్ల ప్రజలకు, పార్టీకి మధ్య అవగాహన మరింత పెరుగుతుందన్నారు. పార్టీ సొంత ఇల్లు లాంటిదని, ప్రభుత్వం అద్దె ఇల్లు లాంటిదన్న చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, పోలవరం ప్రాజెక్టు వంటి అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆయన తెలిపారు.

# బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ సెక్యూరిటీ ఆత్మహత్య




**పుంగనూరు ప్రతినిధిజనవరి 22 రిపబ్లిక్ న్యూస్**
అన్నమయ్య జిల్లా, పుంగనూరులో బీసీవై పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ కు వైప్లస్ కేటగిరి గన్ మ్యాన్ విధులు నిర్వహిస్తున్న సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్ చెన్నారెడ్డి(28) డ్యూటీ ముగించుకుని తన గదిలో వెళ్లి ఫ్యాన్ కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సిఐ సుబ్బరాయుడు, సిబ్బంది చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఎవరు ఎన్ని డబ్బులు మద్యం పంచిన గెలుపు

## - 5వ వార్డ్ స్వతంత్ర అభ్యర్థి తుడుం కీర్తన అశోక్



**అందోల్ జనవరి 22 ( రిపబ్లిక్ న్యూస్**
ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో రసవత్తరంగా సాగుతున్న నువ్వా నేనా అంటూ ఐదోవాడు స్వతంత్ర అభ్యర్థి గా నేను మీ ముందుకొస్తున్న అంటూ తుడుం కీర్తన అశోక్ ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాల్లో పెత్తందారి వ్యవస్థలో పనిచేస్తున్న కొంతమంది నాయకులు కష్టపడ్డ వారికి అవకాశం కల్పించడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తూ తనఅనుకున్న వాళ్లకు సహకరిస్తూ సమాజంలో ప్రజలకు ఎంతో కొంత బాగు చేయాలనే సంకల్పం ఉన్న నాయకులకు అవకాశం కల్పించడంలో రాజకీయ నాయకులు ప్రస్తుతం లేరు కాబట్టి పార్టీలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థి రాలుగా మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించి మీ అండ దండలు నాపై ఉంచి మీ మంచి కోరే నాయకురాలుగా ఎప్పుడు మీతో కలిసిమెలిసి ఉండే నన్ను ఐదో వార్డ్ కౌన్స్ లర్ గా గెలిపించి మన వార్డును అభివృద్ధి పరచుకునే విధంగా ఎవరో వస్తారు ఎవరో చేస్తారు కాదు మనది మనమే చేసుకునే విధంగా నిర్మాణం చేసి చూపించే విధంగా మనం అందరికీ ఆదర్శంగా నిలవాలని లక్ష్యంతో మీ ముందుకు వస్తున్న మీ తోడై నడవాలని మీరు ఒకసారి ఇచ్చి చూసినట్లయితే మరి ఎంతోమంది నాలాగా యువ నాయకురాళ్ళు తయారవుతారు రాజకీయాల్లో స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేస్తున్న వాళ్లు చాలామంది ఉన్నారు వాళ్ల సొంత జేబులు నింపుకోవడం కోసమే పదవులు చేపడుతున్నారు కానీ మనం ఆ మార్పు తీసుకురావాలి

# అందోల్ 6వ వార్డ్ ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి.

**ఐదు సంవత్సరాలు 6వ వార్డ్ భంధిఖానలో ఉండే.**

**ఇప్పుడు పార్టీ కాదుఅభివృద్ధి చేసే వ్యకి నీ చూసి ఓటు వెయ్యండి ప్రజలారా. -జెల్ల అశ్విని.**



**అందోల్ జనవరి 22( రిపబ్లిక్ న్యూస్)**
అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో 6వ వార్డు గత ఐదు సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బంధి ఖానాలో ఉంచాడు. ఇప్పుడు కూడా 6వార్డ్ ప్రజలారా వార్డ్ అభివృద్ధి చేసే వ్యక్తినీ చూసి ఓటు వెయ్యండి అనీ స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి జెల్ల అశ్విని అన్నారు. మన వార్డులో డబుల్ బెడ్ రూమ్ ఎవరికి ఇచ్చారు, ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు ఇచ్చారా, ఒక్కరి ఓటు అడగడానికి వచ్చిన వారికి నిలదీసి అడగండి అని జెల్ల అశ్వినీ అన్నారు.

# 20 వార్డు నుంచి పోటీచేస్తున్న సురోత్తమ్ రెడ్డి



**అందోల్ జనవరి 21 ( రిపబ్లిక్ న్యూస్)**
మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో జోగిపేటలో రాజకీయం రసవత్తరంగా మారింది. పోటీ చేయాలని ఆశించిన కొందరు ముందుగానే ఆ వార్డుల్లో పనులు చేశారు. తీరా రిజర్వేషన్ల ఫలితాలు ప్రకటించిన తర్వాత రిజర్వేషన్ మారటడంతో వారి ఆశలపై నీళ్లు చల్లినట్లు అయింది. ఎలాగైనా పోటీ చేయాలనే ఉద్దేశ్యంతో పక్కవార్డుల్లో పోటీ చేయటానికి పావులు కదుపుతున్నారు. అందోల్, జోగిపేట మున్సిపల్ పరిధిలో మొత్తం 20 వార్డులు ఉన్నాయి. జోగిపేటలో 15 వార్డులుండగా అందోల్లో 5 వార్డులు ఉన్నాయి. కాని జోగిపేటలోని 20వ వార్డుపై అందరు దృష్టి పడింది. ఈ స్థానంలో ప్రముఖ బిల్డర్ సురోత్తమ్రెడ్డి అధికార పార్టీ తరపున పోటీ చేయడానికి రంగం సిద్దం అయింది. మంత్రి ఆశిస్సుల కోసం వేచి చూస్తున్నారు. అదే వార్డుకు చెందిన వారు కావడం. రిజర్వేషన్ కలిసి రావడంతో పోటీ చేయడానికి రంగం సిద్దం చేశాడు. జోగిపేట ప్రాంతానికి ఈయన రియల్ఎస్టేట్ను పరిచయం చేశాడు అనడం అతిశయోక్తి కాదు. గత కొంత కాలంగా ఆ వార్డులో జరిగే ఉత్సవాలకు, చిన్న, చిన్న సమస్యలకు ఆయన సహకరిస్తూ వస్తున్నాడు. వినాయకచవితి ఇతర పర్వదినాలకు వార్డులోని యూత్ పిల్లలకు ఆర్థిక సహాయం అందిస్తున్నాడు. ఆ యువకులు ఇపుడు ఆయన్ని పోటీ చేసేందుకు మరింత ఒత్తిడి చేస్తున్నారు. స్వామి వివేకానంద యూత్, వాసవియూత్ యువకులు అపుడే ప్రచారం కూడా మొదలు పెట్టారు. నామినేషన్ వేయడానికి కావల్సిన సరంజామా సిద్దం చేస్తున్నారు.. కాలనీ వాసులు కూడా ఆయనకు పూర్తిగా మద్దతు తెలుపుతున్నారు. ఆయన రంగంలోకి దిగటంతో పోటీ చేయాలని కొద్దిరోజులుగా ఎదురు చూస్తున్న వారు పోటీ చేయడం విరమించుకున్నారు. సురతం రెడ్డి,రంగంలోకి దిగడంతో కాంగ్రెస్ పార్టీకి మరింత కలిసి వచ్చే అవకాశాలున్నాయని రాజకీయ విశ్వేషకులు అభిప్రాయపడుతున్నారు.

# గద్దర్ అవార్డులు

## ఫిబ్రవరి 3లోగా దరఖాస్తులకు ఆహ్వానం



**హైదరాబాద్,జనవరి 22, (రిపబ్లిక్ న్యూస్) :** 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ద్వారా సర్టిఫికేషన్ పొందిన చిత్రాలకు తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2025 ప్రదానం చేయనున్నట్లు రాష్ట్ర చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ తెలిపింది. ఫీచర్ ఫిలిమ్స్, జాతీయ సమైక్యతపై ఫీచర్ ఫిలిమ్స్, పర్యావరణం, హెరిటేజ్, చరిత్ర, సామాజిక చైతన్యం, బాలల చిత్రాలు, చలన చిత్ర రంగంలో టెక్నీషియన్లు, డాక్యుమెంటరీ, షార్ట్ ఫిలిమ్స్,సినిమా రంగంపై బుక్స్ తదితర రంగాలలో ఈ అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వెల్లడించారు. ఇప్పటివరకు ఉన్న అవార్డు విభాగాలకు తోడు ఈసారి కొత్త విభాగాలను కూడా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. సామాజిక స్పృహను ప్రతిబింబించే చిత్రాలకు 'ఉత్తమ సామాజిక సందేశ చిత్రం' అవార్డు, ప్రత్యేక విభాగంలో డా. సి. నారాయణరెడ్డి అవార్డులను అందజేయనున్నామన్నారు.

ఈ గద్దర్ అవార్డులకు అర్హులైన నిర్మాతలు, ఇతర దరఖాస్తుదారులు అవార్డులకు సంబంధించిన దరఖాస్తు పత్రాలు, మార్గదర్శకాలను జనవరి 31, 2026 వరకు పొందవచ్చని, తగిన డాక్యుమెంట్లతో కూడిన ఎంట్రీల సమర్పణకు ఫిబ్రవరి 3 చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు.ఈ అవార్డుల వివరాలు వెబ్సైట్ లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. నిర్దేశిత మార్గదర్శకాలను పాటిస్తూ నిర్ణీత గడువులోపే దరఖాస్తులను సమర్పించాలని అర్హులైన నిర్మాతలను కోరారు.

# భోజ్శాలపై సుప్రీం కీలక ఆదేశాలు

## ఇరు మతస్థుల పూజలు, ప్రార్థనలకు అనుమతి



**భోపాల్జనవరి 22, (రిపబ్లిక్ న్యూస్)** మధ్యప్రదేశ్లోని వివాదాస్పద భోజ్శాల ఆలయం-కమల్ మౌలా మసీదు కాంప్లెక్స్ వద్ద ప్రార్థనల విషయంలో సుప్రీంకోర్టు గురువారం కీలక ఉత్తర్వులు జారీచేసింది. ఈ ప్రాంతంలో శుక్రవారం హిందూ, ముస్లింలు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించింది. వసంత పంచమి సందర్భంగా సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ హిందూ మతస్థులు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించింది. మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకూ ముస్లింలు శుక్రవారం ప్రార్థనలు చేసుకోవచ్చని అత్యున్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో పేర్కొంది. నమాజ్ చేసుకునేందుకు వచ్చే ముస్లిం కమ్యూనిటీ వ్యక్తుల జాబితాను జిల్లా యంత్రాంగానికి అందజేయాల్సి ఉంటుందని సీజేఐ సూర్య కాంత్, న్యాయమూర్తులు జాయ్మాల్యా బాగ్చి, విపుల్ ఎం పాంచోలితో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఇరువర్గాల వారు పరస్పరం గౌరవించుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి సహకరించాలని సూచించింది. భోజ్శాల 11వ శతాబ్దం నాటి కట్టడమని, సరస్వతీ దేవి ఆలయమని హిందువుల వాదనగా ఉంది. ముస్లింలు దీనిని కమల్ మౌలా మసీదుగా పిలుస్తుంటారు. 2003లో ఇందుకు సంబంధించి ఏఎస్ఐ ఆదేశాలు ఇచ్చింది. శుక్రవారం నమాజ్లు మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకూ చేసుకోవచ్చని, హిందువులు వసంత పంచమి పూజలు నిర్వహించుకోవచ్చని, ప్రతి మంగళవారం వారికి అనుమతి ఉంటుందని సుప్రీం ఆదేశాల్లో పేర్కొంది. అయితే.. వసంత పంచమి శుక్రవారం నాడు వస్తే ఎలాంటి ఏర్పాట్లు చేయాలనేది అందులో పేర్కొనలేదు. ఈసారి జనవరి 23న వసంత పంచమి, శుక్రవారం కలిసి రావడంతో ఇరువర్గాలు తమ మతపరమైన ప్రార్థనలు నిర్వహించు కునేందుకు అనుమతించాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరాయి.

# ఐదేళ్ల విధ్వంసానికి జగన్కు క్రెడిట్ ఇవ్వాల్సిందే

## జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి గొట్టిపాటి



**అమరావతిజనవరి 22, (రిపబ్లిక్ న్యూస్)**
అధికారంలో ఉన్న ఐదేళ్లలో జగన్ ఏం చేశారని క్రెడిట్ ఇవ్వాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడంలోనే నీకు క్రెడిట్. అంటూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిపై గొట్టిపాటి రవికుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. క్యారెక్టర్ లేని జగన్ క్రెడిట్ గురించి మాట్లాడుతున్నా రన్నారు. ఆయనకు ఇవ్వాల్సిన క్రెడిట్ ఏమిటో ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి ప్రస్తావించారు. విద్యుత్ శాఖను సర్వనాశనం చేసినందుకు జగన్ రెడ్డికి కచ్చితంగా క్రెడిట్ ఇవ్వాల్సిందే' అని వ్యంగాస్త్రాలు సంధించారు. రూ.30 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేసినందుకు జగన్కు క్రెడిట్ ఇవ్వాలని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచినందుకు.. పీపీఏలను రద్దు చేసినందుకు కచ్చితంగా మరో క్రెడిట్ ఇవ్వాలంటూ విమర్శలు గుప్పించారు. మళ్లీ ఏ మోహం పెట్టుకుని.. 'జగనే ఉండి ఉంటే...' అని మాట్లాడుతున్నావంటూ మాజీ సీఎంపై మండిపడ్డారు. జగన్ ఉండి ఉంటే ఆంధ్రప్రదేశ్ అప్పుల కుప్పగా మారేదని, విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం అయ్యేదని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు గొట్టిపాటి. రాష్ట్రాన్ని చోరీ చేసిన జగన్.. క్రెడిట్ చోరీ గురించి మాట్లాడితే జనం నవ్వుతున్నారంటూ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి.

# చదువులతల్లి సరస్వతి పుట్టిన రోజు

## వసంత పంచమి పుణ్యతిథి శుభప్రదం

## అక్షరాభ్యాసాలకు ప్రత్యేకం




**బాసర, జనవరి 22, (రిపబ్లిక్ న్యూస్)**
మాఘ మాసం అంటేనే పర్వదినాలను మోసుకొచ్చేది. ఈ మాసంలో వచ్చే వసంత పంచమితో ఈ పర్వదినాలు ప్రారంభమవుతాయి. ఈ వసంత పంచమిని శ్రీపంచమి అని కూడా అంటారు. ఈ ఏడాది జనవరి 23న శుక్రవారం వసంత పంచమి వచ్చింది. సాక్షాత్తూ చదువుల తల్లి సరస్వతీ దేవి ఈ రోజే జన్మించిందని పురాణాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రముఖ దేవాలయాలు.. బాసర, వర్గిల్, విజయవాడలోని కనక దుర్గమ్మ దేవాలయాలకు భక్తులు పోటెత్తనున్నారు. ఈ రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే.. వారికి విద్యాబుద్ధులు వికసించి.. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరతారని నమ్మిక. అందుకే ఈ రోజు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించేందుకు తల్లిదండ్రులు ఉత్సాహం చూపుతారు. ఈ ఏడాది పంచమి తిథి జనవరి 23 శుక్రవారం తెల్లవారుజామున 2.28 గంటలకు ప్రారంభమవుతుంది. మర్నాడు అనగా.. శనివారం తెల్లవారుజామున 1.46 గంటలకు ముగుస్తుంది. సూర్యోదయం తిథిని ప్రామాణికంగా తీసుకుంటారు కనుక.. జనవరి 23న వసంత పంచమి జరుపుకోవాలని పండితులు స్పష్టం చేస్తున్నారు. ఆ రోజు ఉదయం 7:15 నుంచి మధ్యాహ్నం 12:33 గంటలలోపు సరస్వతీ పూజకు మంచి సమయమని భక్తులకు సూచిస్తున్నారు. పురాణాల ప్రకారం.. బ్రహ్మదేవుడు యావత్ సృష్టికి వాక్కును అందించడానికి సరస్వతీ దేవిని ఈ రోజే.. వసంత పంచమి వేళ సృష్టించారని చెబుతారు. అందుకే ఈ మాఘ శుద్ధ పంచమి సరస్వతీ దేవి జన్మదినంగా పరిగణిస్తారు. విద్యార్థినీ విద్యార్థులతోపాటు సంగీత, సాహిత్య కళాకారులకు ఈ శ్రీ పంచమి గొప్ప పర్వదినమని అభివర్ణిస్తారు. ఆ క్రమంలోనే తమ చిన్నారులతో అమ్మవారి దేవాలయాలకు తల్లిదండ్రులు తరలివెళ్తారు.ఈ వసంత పంచమి వేళ జరిపే పూజల్లో పసుపు వర్ణానికి అధిక ప్రాధాన్యమిస్తారు. పసుపు రంగు.. వసంతకాలం రాకకు సంకేతంగా భావిస్తారు. అలాగే మనలోని జ్ఞానానికి పసుపు వర్ణం సంకేతం. అందుకే ఈ రోజు సరస్వతీ దేవిని దర్శించుకునే భక్తులంతా పసుపు రంగు దుస్తులు ధరిస్తారు. అంతేకాకుండా ఈ రోజు పలు శుభకార్యాలకు అనుకూలమైన తిథి అని పండితులు వివరిస్తారు. అమ్మవారికి.. పసుపు రంగులో ఉండే కేసరి, పులిహోర, పసుపు రంగు తీపి పదార్థాలను నైవేద్యంగా నివేదిస్తారు. వసంత పంచమి రోజు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం ఎంతో శుభప్రదం. అందుకే తెలంగాణలోని నిర్మల్ జిల్లాలోని బాసర క్షేత్రంలో ఈ వసంత పంచమి రోజు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం కోసం వేలాదిగా భక్తులు తరలి వస్తారు. ఈరోజు కేవలం అక్షరాభ్యాసాలకు మాత్రమే కాదు.. కొత్త పని ప్రారంభాలకు, వ్యాపారం ప్రారంభానికి, పిల్లలకు పుట్టి వెంట్రుకలు తీయడానికి, అన్నప్రాసన చేయడానికి, నూతన గృహప్రవేశాలు వంటి అనేక శుభకార్యాలకు అత్యంత అనుకూలమైన తిథిగా పండితులు చెబుతారు. ఈరోజున సరస్వతి గుడికి వెళ్లి అమ్మవారికి పూజలు చేయడం, ఇంట్లో సరస్వతీ దేవి పూజ చేయడం, సరస్వతి మంత్రాలు చదవడం, చదువుకునే పిల్లలు మనసులో కోరికలను అమ్మవారికి చెప్పుకోవడం వల్ల సరస్వతీ దేవి అనుగ్రహం కలుగుతుందని విశ్వాసం. అంతే కాకుండా ఈ వసంత పంచమి రోజు ఎవరైతే సరస్వతి దేవికి పూజ చేస్తారు వారికి అమ్మవారి ఆశీస్సులతో పాటు ఏకాగ్రత, పట్టుదల, జ్ఞాపకశక్తి పెరిగి చదువులపై మనసు లగ్నం చేయగలుగుతారని మన పురాణాల్లో చెప్పబడింది. అంతేకాకుండా ఈరోజు చేసే దానాలకు
కూడా విశేషమైన ప్రాముఖ్యత ఉంది. అందుకే ఈ వసంత పంచమి రోజు విద్యార్థులు పెన్నులు, బలపాలు, పుస్తకాలు, పెన్సిళ్లు వంటివి తోటి విద్యార్థులకు దానం చేస్తారు. వసంత పంచమి రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం అత్యంత శుభప్రదమని పండితులు చెబుతున్నారు. ఈ రోజున చదువు ప్రారంభిస్తే పిల్లలు విద్యలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని పండితులు చెబుతున్నారు. పురాణాల ప్రకారం వసంత పంచమి అనేది జ్ఞాన దేవత సరస్వతి దేవి పుట్టిన రోజు కావడంతో పాటు వసంత రుతువు కూడా ప్రారంభమవుతుంది. అక్షరాభ్యాసానికి ముహూర్తంతో సంబంధం లేకుండా చూడకుండా అక్షరాభ్యాసాలు చేస్తారు. ఆరోజు సరస్వతి దేవి చదువుల తల్లి పుట్టిన రోజు కాబట్టి సరస్వతీ దేవి ఆరాధన వల్ల వాక్శుద్ధి కలుగుతుంది. సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పుస్తకాలు, పెన్నులు, బలపాలు వంటి విద్యాసంబంధిత వస్తువులను దానం చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తి...వీటి స్వరూపమే సరస్వతీదేవి. అమ్మ అనుగ్రహం ఉంటే సద్బుద్ధిని పొందుతారు..


# ఆర్ యూ డెడ్?

## ఒంటరితనానికి మందు ఈ చైనీస్ యాప్!

**చైనాలో పెరుగుతున్న ఒంటరితనాన్ని ఎదుర్కొనేందుకు కొత్త యాప్**




**జనవరి 22, (రిపబ్లిక్ న్యూస్)**
చైనాలో పెరిగిపోతున్న ఒంటరితనం, సామాజిక ఏకాంతాన్ని ఎదుర్కొనేందుకు ఓ వినూత్న యాప్ అందుబాటులోకి వచ్చింది. తగ్గుతున్న వివాహాలు, జననాల రేటు నేపథ్యంలో ఒంటరిగా జీవించే వారి సంఖ్య పెరుగుతుండటంతో, వారి భద్రతను లక్ష్యంగా చేసుకుని 'ఆర్ యూ డెడ్?' పేరుతో ఈ యాప్ను రూపొందించారు.మూన్స్కేప్ టెక్నాలజీస్ అనే సంస్థ అభివృద్ధి చేసిన ఈ యాప్ను 'ఒంటరిగా నివసించే వారి కోసం రూపొందించిన తేలికపాటి భద్రతా సాధనం' అని అభివర్ణించవచ్చు. ఈ యాప్లో యూజర్లు ప్రతిరోజూ ఓ పెద్ద ఆకుపచ్చ బటన్ను నొక్కి 'చెక్-ఇన్' చేయాల్సి ఉంటుంది. ఒకవేళ వరుసగా రెండు రోజులు చెక్-ఇన్ చేయడంలో విఫలమైతే, వారు ముందుగా నమోదు చేసుకున్న అత్యవసర కాంటాక్ట్కు ఆటోమేటిక్గా ఒక అలర్ట్ వెళుతుంది.గార్డియన్ కథనం ప్రకారం, చైనాలో 20, 30 ఏళ్ల వయసులో ఉన్న యువత ఎక్కువగా ఒంటరి జీవితాన్ని గడుపుతున్నారు. 2024లో దేశంలో కేవలం 61 లక్షల జంటలు మాత్రమే వివాహం చేసుకోగా, 26 లక్షల జంటలు విడాకులకు దరఖాస్తు చేసుకున్నాయి. మరోవైపు, జననాల రేటు గణనీయంగా పడిపోవడంతో దేశం జనాభా సవాళ్లను ఎదుర్కొంటోంది. 2030 నాటికి చైనాలో ఒంటరిగా నివసించే వారి గృహాలు 20 కోట్లకు చేరవచ్చని ప్రభుత్వ మీడియా అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో, ఒంటరిగా చనిపోతామేమోనన్న ఆందోళనను ఈ యాప్ కొంతవరకు తగ్గిస్తోందని



యూజర్లు అభిప్రాయపడుతున్నారు. దేశంలో '9-9-6' (ఉదయం 9 నుంచి రాత్రి 9 వరకు, వారానికి ఆరు రోజులు) పని సంస్కృతి కూడా ఒత్తిడి, సామాజిక ఒంటరితనానికి ప్రధాన కారణంగా నిలుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ యాప్ ప్రజలను ఇతరులతో కనెక్ట్ చేయడానికి సహాయపడుతుందని మానసిక ఆరోగ్య నిపుణులు కూడా చెబుతున్నారు. "ఒంటరిగా జీవించడం అనేది ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ధోరణి. వారి భద్రతా సమస్యలపై ప్రపంచం దృష్టి పెట్టాలని ఆశిస్తున్నాను" అని యాప్ సహ వ్యవస్థాపకుడు ఇయాన్ లూ తెలిపారు.

# ఆశీర్వదించండి

# అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

### ఎన్నికల కోసం కాదు ప్రజల బాగోగులు చూసుకునే నాయకురాలు గా వస్తున్న

### కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బరిలో వనం వెంకటేశం లత





**మెదక్ జిల్లా ప్రతినిధి జనవరి 22( రిపబ్లిక్ న్యూస్)**

మెదక్ జిల్లా మెదక్ మున్సిపల్ పరిధిలో 10వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బరిలో వనం వెంకటేశం లత కాంగ్రెస్ పార్టీ స్థానిక యువ డైనమిక్ లీడర్ మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ గారి పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారి మెదక్ పట్టణంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ మరియు జూనియర్ నాయకుల ఆశీస్సులు మాపై ఉంటాయని నమ్మకంతో 10వ వార్డ్ కౌన్సిలర్ గా వార్డులో ప్రజలకు అన్ని రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సమయపాలనతో అందించే దిశలో ముందుండి వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే గారి సహకారంతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అందరితోకలుపు మెలుపుగా ఉండి సోదర భావంతో చిన్న పెద్ద తేడా లేకుండా వార్డులో చిన్న సమస్య తలెత్తకుండా చూసుకుంటూ మీ అందరి ఆశీస్సులు నాపై ఉంటాయని కోరుకుంటూ 10వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వనం వెంకటేశం లత

# 4వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి.

### తిరుమల కల్పనా హరికృష్ణ గౌడ్.



**అందోల్ జనవరి 22 ( రిపబ్లిక్ న్యూస్)**

ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో రసవత్తరంగా సాగుతున్న నువ్వా నేనా అంటూ 4వ వార్డ్ అభ్యర్థి దామోదర్ రాజనర్సిం ఆశీస్సులు తీసుకొని నేను ముందుకొస్తున్న అంటూ తిరుమల కల్పనా హరికృష్ణ గౌడ్ బరిలో ఉన్నారు. ఎమ్మెల్యే ఎలక్షన్లో ప్రతి ప్రజలకు ముందుండి గెలిపించిన తిరుమల కల్పనా హరికృష్ణ గౌడ్ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు . ప్రజాసేవకై మీ ముందుకు వస్తున్న గ్రామ అభివృద్ధి అంటే మన 4వ వార్డ్ గ్రామ ప్రజలు ఇంతకుముందు టిఆర్ఎస్ ప్రభుత్వం చేయాలని పనులు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులు తీసుకొని అభివృద్ధికై మీ ముందుకు వస్తున్న తిరుమల కల్పనా హరికృష్ణ గౌడ్ వస్తున్నాం అభివృద్ధి అంటే మంత్రి ఆశీస్సులు తీసుకొని మన వార్డ్ ప్రజలకు రావాల్సిన పథకాలు కానీ ఇందిరమ్మ ఇల్లు గాని డబుల్ బెడ్ రూమ్ కానీ ప్రతి ఒక్క ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు ముందుండి ప్రజల వద్దకు చేరేలా నేను చూస్తానని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులు కాకుండా త్రిష దామోదర్ రాజనర్సింహ తీసుకొని ఆశీస్సులు తీసుకొని తిరుమల కల్పనా హరికృష్ణ గౌడ్ ప్రజాసేవకై మీ ముందు ఉంటానని ఆమె అన్నారు.

# అయోధ్య ప్రభుత్వ పాఠశాలకు గ్రామ సర్పంచ్ సిరిపురం లక్ష్మి గంగాధర్ సౌండ్ బాక్స్ లు అందజేత



**రాయికల్ పట్టణం జనవరి 22 ( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండల అయోధ్య ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ సిరిపురం లక్ష్మీ గంగాధర్ విద్యార్థుల సౌలభ్యం దృష్ట్యా రూ. 20 వేలు విలువ గల అహుజా కంపెనీ సౌండ్ బాక్స్ బ్లూటూత్ స్పీకర్ ను పాఠశాలకు బహువరించారు ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ రాజేశం నాయకులు కొమురవెల్లి చిరంజీవి,ఎడమల జగదీశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయికల్ మున్సిపల్ కమిషనర్ గా కీర్తి నాగరాజు



**రాయికల్ పట్టణం జనవరి 22( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ కమిషనర్ గా కీర్తి నాగరాజును ప్రభుత్వం నియమించింది

రాయికల్ కమిషనర్ మనోహర్ గౌడ్ ను చొప్పదండి కి బదిలీ చేస్తూ, చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజును రాయికల్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారిచేశారు

# రాయికల్ మాజీ ఎంపిటిసిని పరామర్శించిన ఎమ్మెల్యే



**రాయికల్ పట్టణం జనవరి 22 ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని మాజీ ఎంపిటిసి సింగని రమేష్ , సింగనీ గణేష్ గారి తల్లి రాజు భాయి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వారి వెంట రాయికల్ పట్టణ నాయకులు తదితరులు ఉన్నారు.

# అందోల్ లో దొంగల చేతిలో టిఆర్ఎస్ పార్టీ బంధికానా.

### కష్టపడ్డ నాయకునికి పార్టీ అధిష్టానం గుర్తించి అభ్యర్థిని నియమించాలి. -అందోల్ బిఆర్ఎస్ మాజీ ఇంచార్జీ బండల అడివయ్యా.

**అందోల్ జనవరి 21 ( రిపబ్లిక్ న్యూస్)**

అందోల్ జోగిపేట మున్సిపాలిటీ కాకముందే అంటే గ్రామపంచాయతీ 2001 సంవత్సరంలో అందోల్ గ్రామానికి చెందిన బండల అడివయ్యా టిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు అందోల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ పుట్టిందంటే బండల అడివయ్యా వెంట ఉండి వెన్నుపోటు పొడిచారు. అందోల్ బిఆర్ఎస్ జెండా ఈరోజు ఉందంటే ఆయన పుణ్యమే నని దిమా వ్యక్తం చేశాడు.



అప్పటి నాయకుడు మాజీ ఎమ్మెల్యే బాబు మోహన్ ఉన్నప్పుడు బిఆర్ఎస్ జెండా అంటే బండల అడివయ్యా అని గుర్తు చేసేవాడు. 2025 సంవత్సరం కు వచ్చేసరికి పార్టీ పగ్గాలు పట్టుకొని నడిపించిన నాయకుడికి వెనుకున్న నాయకులు వెన్నుపోటు పొడిచి ఈరోజు అధికారంలో మేమున్నామంటూ సంకలు గుద్దుకుంటూ విరవిగుతున్నారు. 2001లో వీరందరూ ఎక్కడ పోయారని ఆయన ప్రశ్నించాడు.

కాంగ్రెస్ నుంచి జగన్మోహన్ రెడ్డి సర్పంచ్ బరిలో ఉండి తనకు టిఆర్ఎస్ పార్టీ బలము ఉందని చెప్పుకొని తాను బరిలో బిఆర్ఎస్ నుంచి జగన్మోహన్ రెడ్డికి ఢీకొట్టడంలో ముందు స్థానంలోఉన్నాడు.

అదే సమయంలో రాచకొండ ప్రదీప్ గౌడ్ టిడిపి నుండి సర్పంచి బరిలో ఉన్నాడు. అంటే రెండు పార్టీలకు నువ్వా నేనాని పోటీ తత్వంలో ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థి బండల అడివయ్యా ఈరోజు పార్టీ గుర్తు లేకుండా వెనుకుండి వెన్నుపోటు పొడిచే నాయకులకు నమ్ముతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి అంతేకాకుండా జిల్లా స్థాయిలో వివిధ కార్యక్రమాలలో ధర్నాలు రాస్తారోకలు చేసి జైలు కూడా వెళ్లి వచ్చానని ఆయన అన్నారు.

స్థానిక నాయకులు లక్ష్మయ్య, మండల సత్తయ్య వీరందరూ ఒకే పార్టీలో ఉండి పనిచేసిన వారని ఆయన అన్నారు.

# అందుబాటులో ఉండే యువ నాయకురాలికి అవకాశం కల్పించాలి

### మహిళలకు కూడా పదవి బాధ్యతలు -కల్పించాలని కోరుకుంటున్న మహిళలు అనుష అరవింద్

**ఆదోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 22( రిపబ్లిక్ న్యూస్ )**

ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికలుగ్రామంలో ఓరాహోరీ పోరు నడుస్తున్న సందర్భంలో వార్డుల వారీగా స్థానికంగా ఉంటు మా మధ్యలో మాతో నిలిచే మా ఆడ బిడ్డ కు అవకాశం కల్పించాలనికోరుతూ ఇతరులు వచ్చి పెత్తందారి పోకడలు చేయడం తగదు అని హెచ్చరిస్తూ వార్డుల వారీగా ఉన్నటువంటి ప్రజలు మాకు అందుబాటులో ఉన్నటువంటి మా ఆడబిడ్డ మా నాయకురాలు అయితే ఎల్లవేళలా మాకు అందుబాటులో ఉంటుంది మా తోడునీడగా నిలుస్తుంది అని కోరుకుంటున్నారు కానీ వార్డులలో పెత్తందారుల ఎత్తుగడలు సాగుతున్నాయని తెలిసి తమ వార్డు ప్రజలుఉన్నటువంటి ఇది ఎన్నటికి సరి అయినది కాదు అని గమనించిన ప్రజలు వారి వారి అభిప్రాయాలను అసలైన నాయకురాలిని మీ ముందు నిలబెడతామని అందరూ కలిసి నిర్ణయించుకున్న సమయం 5వ వార్డులో



ఏర్పడుతుంది ఇది గమనించి అణగారిన వర్గాలు అని చిన్న చూపు చూడటం తగదు అని ప్రజలు నిర్ణయించుకున్నారు ఈ సారి మా బిడ్డకు పట్టం కడతామని తెలుపుతు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..... మా మధ్యలో మాతో నిలిచే మా బిడ్డ అతనికి అవకాశం కావాలని కోరుతూ ఇతరులు వచ్చి పెత్తందారి పోకడలు చేయడం తగదు అని హెచ్చరిస్తూ వార్డుల వారీగా ఉన్నటువంటి ప్రజలు మాకు అందుబాటులో ఉన్నటువంటి మా బిడ్డ మా నాయకురాలు అనూష అయితే ఎల్లవేళలా మాకు తోడునీడగా నిలుస్తాదని కోరుకుంటున్నారు కానీ వార్డులలో పెత్తందారుల ఎత్తుగడలు సాగుతున్నాయని తెలిసి స్థానికంగా ఉన్నటువంటి ప్రజలు ఇది ఎన్నటికి సరి అయినది కాదు అని గమనించిన ప్రజలు వారి వారి అభిప్రాయాలను అసలైన సరియైన నాయకురాలు ను మీ ముందు నిలబెడతామని అందరూ కలిసి ముందుకు రావడం జరుగుతుంది కావున మహిళకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరచుకొని 5వ వార్డ్ మహిళా అభ్యర్థిగా అనూష అరవింద్ ను గెలిపించుకోవాలని ఆశాభావం వ్యక్తపరిచారు

# 7కోట్ల 20 లక్షలతో 24న శనివారం నాడు అభివృద్ది పనులకు భూమి పూజ చేయనున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

### రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం లో ఏర్పాటు చేయనున్న మంత్రి సభను ప్రజలు నాయకులు విజయవంతం చేయాలి

### ---మహిళా సంఘాలకు 11 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ

### -----రాయికల్ పట్టణ సమగ్ర అభివృద్ధి కి కృషి చేస్తా -ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్





**రాయికల్ పట్టణం జనవరి 22( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణములో 7 కోట్ల 20 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమిపూజ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భూమిపూజ స్థలం, సభ ఏర్పాట్ల పరిశీలన చేసి,సభను విజయవంతం చేయాలని ప్రజలను మీడియా ద్వారా కోరారు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

పద్మశాలీ సేవా సంఘంలో మీడియా సమావేశంలో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ

రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో రాయికల్ పట్టణం లో గతంలో పని చేసిన కాంట్రాక్టర్లకు 3 కోట్ల బిల్లులు కాంట్రాక్టర్ లకు చెల్లింపు చేయడం జరిగింది

కాంగ్రెస్ ప్రభుత్వం లో 4 కోట్ల పనులు రాయికల్ పట్టణం లో చేయటం జరిగింది.. 82 లక్షలతో నూతన పనులకు అనుమతులు రావడం జరిగింది

15 కోట్ల రాయికల్ పట్టణ అభివృద్ధి కి నిధులు మంజూరు అయ్యాయి.

7.20 కోట్ల లో 1 కోటి తో మున్సిపల్ పార్కు అభివృద్ధి చేస్తున్నాం

20 లక్షల తో డివైడర్ పనులు,

3.15 కోట్ల సి సి రోడ్లు డ్రైనేజీ లు పనులు

పట్టణం లో జంక్షన్ ల అభివృద్ధి కి 1 కోటి కేటాయింపు చేయటం జరిగింది.

5 కోట్ల నిధులు స్టార్మ్ వాటర్ డ్రైనేజీ కి 4 చోట్ల పెద్ద డ్రైనేజీలకి కేటాయింపు చేయటం జరిగింది

15 కోట్ల తో రాయికల్ మున్సిపల్ సమగ్ర అభివృద్ధి చేస్తాం.

స్మశాన వాటిక అభివృద్ధి కోసం 50 లక్షలు

1 కోటి రూపాయలు రాయికల్ రామాజీ పెట్ రోడ్ వీధి దీపాలకు కేటాయించడం జరిగింది.

మహిళా సంఘాల కు 11 లక్షల వడ్డీ లేని రుణాలు మంత్రి గారి చేతుల మీదుగా పంపిణీ చేయటం జరుగుతుంది అని అన్నారు.

నా పై కావాలనే తప్పుడు ఆరోపణలు అగ్రిమెంట్ లేకుండా ఎలాంటి పనులు సాగవు

జగిత్యాల పట్టణంలో వినాయక నవరాత్రుల సందర్భంగా ప్రజల కోసం అభివృద్ధి పనులు చేపట్టిన

అన్ని తెలిసిన వాళ్ళే పదే పదే విమర్శలు చేస్తే అబద్ధాలు నిజం కావు..

గెలిపించిన ప్రజల కోసం అభివృద్ధి చేసి చూపిస్తా

ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ మండల ముఖ్య నాయకులు మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ మాజీ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ గ్రామాన్ని మునిసిపాలిటీగా మార్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ సభ్యత్వం లేనిది గాంధీభవన్ కు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎందుకు వెళ్లారు

### ----జగిత్యాల మాజీ జిల్లా జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆరోపణ

**రాయికల్ పట్టణం జనవరి 22( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో బి ఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం లో పాల్గొన్న జిల్లా తోలి జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

గ్రామ పంచాయతీగా ఉన్న రాయికల్ ను మున్సిపల్ గా మార్చి 25 కోట్లతో ప్రతి వార్డులో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ గారిదే అని అన్నారు.

రాయికల్ పట్టణంలో జరిగిన ప్రతి పని కేసీఆర్ ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్తగా జరిగిన అభివృద్ధి ఏమి లేదు అని అన్నారు

రాయికల్ ను మున్సిపల్ గా చేసి మొదటిసారి రాయికల్ మున్సిపల్ లో గులాబీ జెండా ఎగరవేశం, బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధితో మళ్ళీ రాయికల్ పట్టణంలో గులాబీ జెండా ఎగరేవేస్తామని అన్నారు. రాయకల్ పట్టణంలో బిఆర్ఎస్ హయాంలో నీరు పేదలకు 60 డబల్ బెడ్ రూమ్ లు కేసీఆర్ మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అక్కడి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది

అభివృద్ధి కోసం పార్టీ మారిన మ్మెల్యే రాయకల్ నుండి మైథాపూర్ బ్రిడ్జి మరియు ఇటిక్యాల్ బ్రిడ్జి ఎందుకు పూర్తి చేయలేకపోయారు అని ప్రశ్నించారు ?



కార్యకర్తల కష్టం మీద గెలిచిన నువ్వు సొంత అభివృద్ధి కోసం పార్టీ మారారూ అని అన్నారు.

పొలాలు నాటు వేసే సమయం కూడా అయిపోయిందని ఇంకా రైతు భరోసా కింద డబ్బులు ఎందుకు జమ కాలేదని అని అన్నారు

మహాలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాలు నిండా ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తానన్నారు ఎప్పుడు ఇస్తారు 2000 నుంచి 4000 చేస్తా అన్న పెన్షన్లు ఎప్పుడు పెంచుతారు...మిషన్ భగీరథ కింద చెరువుల పూడిక తీసి చెరువులో చాప పిల్లలు వేసి గంగపుత్రుల జీవితాల్లో వెలుగు నింపిన ఘనత కేసీఆర్ ది అన్నారు.

రాయికల్ పట్టణంలో అనువణువులో కేసీఆర్ చేసిన అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు

రాయికల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తప్ప ఏ పార్టీకి కూడా ఓట్లు అడిగే అర్హత లేదని అన్నారు

ప్రభుత్వంతో కలిసి పని చేస్తా అన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గాంధీ భవాన్ కు ఎందుకు వెళ్లావు అని ప్రశ్నించారు

కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం లేని మీకు గాంధీభవన్లో ఏం పని అన్నారు.

ఎలక్షన్ టైం లో ప్రజల దృష్టి మళ్లించేందుకు బి ఆర్ ఎస్ నాయకులకు కక్షపూరితంగా నోటీసులు ఇచ్చి డైవర్షన్ పాలిటిక్స్ రేవంత్ రెడ్డి చేస్తున్నాడు అని అన్నారు ప్రజలన్నీ గమనిస్తున్నారు

తప్పకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ వాసం రాజేందర్ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయశ్రీ లింగన్న మండల అధ్యక్షుడు బర్కాం మల్లేష్ మాజీ కౌన్సిలర్ లు శ్రీరాములు సత్య నారాయణ మహేష్ గౌడ్ మహేందర్ మాజీ కో ఆప్షన్ వనిత గణేష్ సోహెల్ బి ఆర్ ఎస్ నాయకులు బాబా ప్రశాంత్ రావు లింగన్న తదితరులు ఉన్నారు.

# ఈనెల 30న ఐరన్, ఇతర వస్తువుల వేలం



**నంద్యాల క్రైం, జనవరి 22, (రిపబ్లిక్ న్యూస్):** స్థానిక ఆర్మడ్ రిజర్వ్ హెడ్‌క్వార్టర్స్‌లో ఈనెల 30వ తేది ఉదయం 10.00 గంటలకు పాడైపోయిన ఐరన్, ఇతర వస్తువుల వేలం జరగనుంది. ఈ వేలాన్ని అదనపు ఎస్పీ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో పాటు రూ.500/- దరావత్తు సొమ్ము చెల్లించాలి. (ఈ దరావత్తు సొమ్ము తిరిగి చెల్లించబడదు). వేలంలో సరుకు దక్కించుకున్న వారు అక్కడికక్కడే నగదు చెల్లించాలి. దీనికి జీఎస్టీ 18 శాతం అదనంగా వర్తిస్తుంది. మరిన్ని వివరాలకు రిజర్వ్ ఇన్స్పెక్టర్ మంజునాథ్ 9966966807 నెంబర్‌ను సంప్రదించగలరు.

# అవుకు ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమం



**అవుకు జనవరి 22 రిపబ్లిక్ (న్యూస్)**

అవుకు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ అశోక్ పాల్గొని విద్యార్థులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ సైబర్ క్రైమ్‌ల వల్ల ఎదురయ్యే ప్రమాదాలు, వాటి నుంచి ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 సేవల వినియోగం, పిల్లల భద్రతకు సంబంధించి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంశాలపై విద్యార్థులకు స్పష్టమైన సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ మేడమ్‌తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులు కార్యక్రమంపై ఆసక్తి చూపి సందేహాలు నివృత్తి చేసుకున్నారు.

# కానాల చెరువును సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.





**నంద్యాల బ్యూరో, జనవరి 22,(రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల మండలంలోని కానాల చెరువును జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువుకు సంబంధించి ఉన్న నాలుగవ స్లూయిస్ ప్రాంతాన్ని సందర్శించి, కేసి కెనాల్ కార్యనిర్వాహక ఇంజనీర్ నుండి సంబంధిత సాంకేతిక, పరిపాలనా వివరాలను అడిగి తెలుసుకున్నారు.లికానాల చెరువు కింద మొత్తం మూడు స్లూయిసులు ఉండగా, ఈ చెరువు ద్వారా సుమారు 800 ఎకరాల ఆయకట్టు సాగునీటి లబ్ధి పొందుతోందని ఈఈ ప్రతాప్ కలెక్టర్ కు వివరించారు. గతంలో అనధికారికంగా నిర్మించబడిన నాలుగవ స్లూయిస్‌ను 2019 సంవత్సరంలో గౌరవ న్యాయస్థానం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మూసివేయడం జరిగిందని తెలిపారు. మూసివేసిన నాలుగవ స్లూయిస్ పునరుద్ధరణకు సంబంధించి రైతుల నుండి వినతులు అందిన నేపథ్యంలో, ఈ అంశం పూర్తిగా న్యాయస్థాన పరిధిలో ఉన్నదని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్ పరిశీలన నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులు, సాధ్యాసాధ్యాలపై సంబంధిత శాఖాధికారుల నుండి నివేదికలు కోరారు. న్యాయస్థానం ఉత్తర్వులకు లోబడి, చట్టపరమైన నిబంధనలను అనుసరించి తదుపరి చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు

# జనసేనపై దుష్టశక్తుల దృష్టి

## అప్రమత్తంగా ఉండాలని పవన్ సూచన



అమరావతి,**జనవరి 22, (రిపబ్లిక్ న్యూస్)**

జనసేనపై ఎలాంటి దుష్టశక్తుల దృష్టి పడకుండా కాపుకాస్తున్న జన సైనికులు, వీర మహిళలు, నాయకులు సర్వదా ప్రశంసనీయులని డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కొనియాడారు. గురువారం నాడు అమరావతిలో జనసేన పార్టీకి చెందిన కొందరు నాయకులతో పవన్ సమావేశం నిర్వహించారు. పార్టీ సంస్థాగత విషయాలపై కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు పవన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో వ్యక్తుల మధ్య జరుగుతున్న ఘర్షణలు, ఆర్థిక లావాదేవీలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత కుల విభేదాలను జనసేనకు ఆపాదించడానికి కిరాయి వక్తులు, మాధ్యమాలు కలిసి కుయుక్తులు పన్నుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వివాహేతర సంబంధాల రచ్చను కూడా పార్టీపై రుద్దాలని మార్గాలను అన్వేషిస్తున్నాయని పవన్ తెలిపారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇలాంటి ప్రచారాలను తీవ్రంగా ఖండించవలసి ఉందని పార్టీ నేతలకు సూచించారాయన. రాజ్యాంగ బద్ధంగా, ప్రజాసేవే పరమావధిగా జనసేన ప్రయాణం అప్రతిహతంగా కొనసాగుతుందన్నారు. ఈ ప్రయాణంలో తోడూ నీడగా ఉన్న జనసేన శ్రేణులకు జనసేనాని పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు

## 36 మంది సురక్షితం..ముగ్గురు మృతి పలువురికి గాయాలు

### సంఘటనా స్థలాన్ని పరిశీలించి,సహాయక చర్యల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్

### ప్రమాద ఘటనపై దర్యాప్తు వేగవంతం.... క్షతగాత్రులను పరామర్శించిన జిల్లా ఎస్పీ





**నంద్యాల క్రైం, జనవరి 22,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పరిధిలోని ఆళ్లగడ్డ నంద్యాల జాతీయ రహదారిలో శిరివెళ్ల సమీపంలో నెల్లూరు నుండి 36 మంది ప్రయాణికులతో హైదరాబాద్ కు వెళ్తున్న ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు శిరివెళ్లమెట్ట వద్ద నిన్న అర్ధరాత్రి సమయంలో బస్సు టైరు పేలడంతో అదుపుతప్పి డివైడర్ మీదుగా దూసుకెళ్లి రోడ్డు అవతలివైపు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని దగ్ధమైంది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా 36 మంది సురక్షితంగా బయటపడ్డారు. పలువురు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన తర్వాత బస్సుకు మంటలు వ్యాపించాయి. బస్సు క్లీనర్, బస్సు అద్దాలను పగులగొట్టడంతో ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ వెంటనే సంఘటనా స్థలానికి ఫైర్ ఇంజన్లను, అంబులెన్స్‌ను సంఘటన స్థలానికి పంపించి తాను కూడా చేరుకొని పరిస్థితిని పరిశీలించి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అనంతరం బస్సు కిటికీలో నుంచి దూకిన కొందరు ప్రయాణికులకు గాయాలు కాగా ఆస్పత్రికి తరలించి క్షతగాత్రులను పరామర్శించి క్షేమ సమాచారాలను తెలుసుకున్నారు. అక్కడి ప్రయాణికులతో మాట్లాడి కేసు నమోదు చేయడంతో పాటు దర్యాప్తు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు సురక్షితంగా వారి ప్రదేశాలకు వెళుటకు తగిన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్, శిరివెళ్ల ఇన్స్పెక్టర్ రాము, పలువురు పోలీస్ అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ క్లినిక్ అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

## పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో సమస్యలు రాకూడదు

## పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి -జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్




**నంద్యాల బ్యూరో, జనవరి 22,(రిపబ్లిక్ న్యూస్):** రెవెన్యూ క్లినిక్ అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పేర్కొన్నారు. గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ కలెక్టరేట్లోని విసి హాల్ నుంచి రెవెన్యూ క్లినిక్, పట్టాదారు పాస్ పుస్తకాలు, రీ సర్వే స్టేటస్, పిజిఆర్ఎస్ రీ ఓపెన్ అర్జీలు, జాయింట్ ఎల్పిఎమ్స్ తదితర అంశాలపై నంద్యాల డివిజన్ ఆర్డిఓ, తాసిల్దారులు, వీఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ద్వారా భూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ అధికారులు సిబ్బంది భూ బాధితులను పదేపదే కార్యాలయాలు చుట్టూ తిప్పుకోకుండా ఎప్పటికప్పుడు భూ సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో రైతుల నుంచి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఆర్డీవో, తాసిల్దార్ తగు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజలు కుల ధ్రువీకరణ పత్రాలు, వివిధ సమస్యలపై తాసిల్దార్ కార్యాలయానికి అందజేసిన అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలు బియాండ్ ఎస్-ఎల్ఏ లోకి వెళ్లకుండా పరిష్కరించాలన్నారు. రీ ఓపెన్ అయిన అర్జీలపై దృష్టి సారించి బాధితులకు నాణ్యమైన పరిష్కార నివేదిక అందజేసి అర్జీలను క్లోజ్ చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు రెవిన్యూ అంశాలపై జాయింట్ కలెక్టర్, రెవెన్యూ అధికారులకు కూలంకుషంగా వివరించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, ల్యాండ్ అండ్ సర్వే ఏడి, వీఆర్వోలు సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలలో పారిశుధ్యం మెరుగుపరచాలి

### అన్న క్యాంటీన్లను పటిష్ఠంగా నిర్వహించాలి

### జిల్లాలో గంజాయి మాదకద్రవ్యాలను పూర్తిగా నివారించాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల బ్యూరో, జనవరి 22,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో పారిశుద్ధం మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.

గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయ్ ఆనంద్ ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో పారిశుధ్య, అన్న క్యాంటీన్ల నిర్వహణ, సంక్షేమ వసతి గృహాలు నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తదితర అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్లు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి పారిశుధ్య నిర్వహణలో నంద్యాల జిల్లాను మొదటి స్థానంలో నిలపాలన్నారు. మరియు అన్నయ్య క్యాంటీన్లను పటిష్ఠంగా నిర్వహించి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం ప్రజలకు ఇచ్చేటట్లు చూడాలన్నారు. అన్నా క్యాంటీన్లలో ఎప్పటికప్పుడు పరిశుభ్రతను పాటిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా గంజాయి మాదగదరవ్యాలను పూర్తిగా నివారించాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి దిగుమతి అయ్యే గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలను నియంత్రించేందుకు పోలీసులతో పాటు సంబంధిత శాఖల అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎక్కడైతే మత్తు పదార్థాలు లభ్యమవుతున్నాయో ఆయా ప్రదేశాలను గుర్తించి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రియాంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

### పేద విద్యార్థులకు మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం -విద్యారంగ సమస్యలపై పోరాటల్లో ముందుండాలి.

### పి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు రాష్ట్ర సహాయ కార్యదర్శి అయ్యన్న,





**నంద్యాల ప్రతినిధి, జనవరి 22, (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రంలో వేలాది మంది పేద, బడుగు, వెనుకబడిన వర్గాల విద్యార్థులు పెండింగులో వున్న 6500 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలనీ పి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బారాయుడు రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. గురువారం రోజున,నంద్యాల జిల్లా కేంద్రంలో పి ఎస్ యు విద్యార్థి సంఘం లో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానించడం జరిగింది. అనంతరం రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ కోసం నెలల తరబడి ఎదురు చూస్తున్నా, కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది అన్నారు. విద్య హక్కును కాలరాస్తూ, పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. ఫీజులు చెల్లించలేక విద్యార్థులు కాలేజీల యాజమాన్యం తో ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. అలాగే చదువు మానేసే పరిస్థితులు ఏర్పడుతున్నా ప్రభుత్వానికి కనీస స్పందన లేదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసి, విద్యపై ఖర్చును తగ్గించడం దుర్మార్గమైన పాలనకు నిదర్శనం అన్నారు. పేద విద్యార్థులపై అధిక ఫీజుల భారం మోపడం అన్యాయం. ఫీజు రియాంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకుండా కాలయాపన చేయడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పెండింగ్‌లో ఉన్న మొత్తం ఫీజు రియాంబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల హక్కుల కోసం జరిగే ప్రతి పోరాటంలో శాఖ ముందుండి పోరాడుతుందని హెచ్చరించారు. అలాగే పి ఎస్ యు నంద్యాల జిల్లా కన్వీనర్ గా సురేష్ సభ్యులుగా తరుణ్,రాము తదితరులు పాల్గొన్నారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com